విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో వస్తోన్న
జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత
కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
99492 22450
ప్రభాత సూర్య
www.suryaa.news

ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

హైదరాబాద్
24-1-2026
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 01
సంచిక: 145

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

# అడకత్తెరలో ఆ 10 మంది!

## ఎటూ కాకుండా పోయిన ఫిరాయింపు ఎమ్మెల్యేలు

## న్యాయస్థానం ద్వారా ఒత్తిడి తెస్తున్న బీఆర్ఎస్





- తమ పార్టీలో చేరారని చెప్పలేకపోతున్న కాంగ్రెస్
- స్పీకర్ జాప్యంతో అనర్హత వేటు తప్పించుకున్నా..
- ప్రజా కోర్టులో శిక్ష తప్పదన్న ఆందోళనలో నేతలు
- రాజకీయ భవిష్యత్తుపై కమ్ముకుంటున్న నీలినీడలు

ఎన్నికల్లో బీఆర్ఎస్ తరపున గెలిచి.. కాంగ్రెస్ లోకి ఫిరాయించిన ఎమ్మెల్యేల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. ఇటు కాంగ్రెస్ లో చేరామని చెప్పుకోలేక, అటు బీఆర్ఎస్ లోనే ఉన్నామని చాటలేక.. 10 మంది ఫిరాయింపు ఎమ్మెల్యేలు ఎటూ తోచని పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. ఎన్నికల్లో ఒక పార్టీ తరపున ఎమ్మెల్యేగా గెలిచి.. మరో పార్టీలో చేరడం దేశంలో, ప్రత్యేకించి తెలుగు రాష్ట్రాల్లో సాధారణ అంశంగానే మారిపోయినప్పటికీ.. న్యాయస్థానాల జోక్యంతో ఇప్పుడది చర్చనీయాంశమైంది. ఓవైపు కోర్టు ఆదేశాలతో స్పీకర్ దశలవారీగా విచారణ కొనసాగిస్తుండగా.. మరోవైపు నైతికత అంశం వారిని ఇబ్బంది పెడుతోంది.

2023 శాసనసభ ఎన్నికల్లో నాటి అధికార పార్టీగా ఉన్న బీఆర్ఎస్ ఓటమిపాలు కావడం, కాంగ్రెస్ మెజారిటీ సీట్లు గెలుచుకొని అధికారాన్ని దక్కించుకోవడం తెలిసిందే. అయితే కాంగ్రెస్ కు బొటాబొటి మెజారిటీ మాత్రమే ఉండడంతో.. ఆ పార్టీ 'ఆపరేషన్ ఆకర్ష్' కు తెరతీసింది. బీఆర్ఎస్ తరపున గెలిచిన ఎమ్మెల్యేలను 10 మందిని దశల వారీగా కాంగ్రెస్ లో చేర్చుకుంది. మంత్రి పదవుల కోసమో, కాంట్రాక్టుల కోసమో, మరే ఇతర కారణాలతోనే తమ ఎమ్మెల్యేల్లో ఎవరైనా తోక జాడిస్తే ప్రభుత్వం కూలిపోయే ప్రమాదం రాకుండా ముందుజాగ్రత్తగా వీరిని కాంగ్రెస్ లోకి తీసుకుంది. గతంలో బీఆర్ఎస్.. తమ ఎమ్మెల్యేలను చేర్చుకున్నట్లే తాము కూడా చేర్చుకున్నామని చెప్పాలని చూసింది. అయితే పరిస్థితి గతంలో కేసీఆర్ కు అనుకూలించినట్లుగా ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అనుకూలించలేదు.

2లో

(సూర్య ప్రతినిధి: , తెలంగాణ బ్యూరో)

2లో

# భయపడేదే లేదు



## ఎన్నిసార్లు పిలిచినా సిట్ విచారణకు వెళ్లేందుకు సిద్ధం: కేటీఆర్

- గంటలకొద్దీ టైంపాస్ మినహా వేరే విషయమంటూ లేదు
- 300 పేర్లు చదివి వారు తెలుసా అని అడిగారు
- ఇతరులతో కలిపి సిట్ నన్ను విచారించిందన్నది అవాస్తవం
- లీకుల కథనాలకు బాధ్యులెవరని అధికారులను అడిగా
- తప్పించుకునే ధోరణిలో 'సిట్' సమాధానాలు ఉన్నాయి
- ప్రభుత్వ లీకుల ఆధారంగా వార్తలు రాయొద్దని మీడియాను కోరుతున్నా
- ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణ అనంతరం కేటీఆర్

**హైదరాబాద్, సూర్య ప్రతినిధి:** లీకులను ఎవరూ నమ్మొద్దు.. ఇది లీకు వీరుల ప్రభుత్వమని కెటిఆర్ ఎద్దేవా చేశారు. లీకులపై ఆధారపడి ప్రభుత్వం నడిపిస్తున్నారని సెటైర్లు గుప్పించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావును సిట్ అధికారులు శుక్రవారం విచారణ జరిపారు. ఈ కేసులో కేటీఆర్‌ను అధికారులు పలు ప్రశ్నలు అడిగారు. కేటీఆర్‌ను సుమారుగా 7 గంటలకు పైగా ప్రశ్నించారు. అనంతరం తెలంగాణ భవన్‌కు చేరుకున్న తర్వాత



# ఇంకెన్నాళ్లీ డైవర్షన్ పాలిటిక్స్

- సృజన్ బాగోతంతో సిట్ నోటీసులు
- రెండేళ్లయినా లీకుల వ్యవహారమేనా
- కోల్ స్కామ్‌తో కాంగ్రెస్ పతనం ఖాయం
- మీడియా సమావేశంలో హరీష్ రావు విమర్శలు

2లో

# వచ్చేనెల 11న మున్సిపోల్స్?

**13న ఎన్నికల ఫలితాలు**

- 14న చైర్మన్, మేయర్ కు ఎన్నికలు
- ఈ నెల 27న ఎన్నికల షెడ్యూల్!
- అధికార వర్గాల్లో జోరుగా ప్రచారం

2లో

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:

**తెలంగాణ రాష్ట్రంలోని మునిసిపాలిటీలు, మునిసిపల్ కార్పొరేషన్లకు ఎన్నికలు ఫిబ్రవరి 11వ తేదీన జరగనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు పూర్తి చేసింది. రాష్ట్రంలో 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్ లకు ఎన్నికల నిర్వహణకుగాను ఇప్పటికే రిజర్వేషన్లను ప్రకటించిన విషయం తెలిసిందే.**

కాగా, ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన షెడ్యూల్ ను ఈనెల 27న ప్రకటించే అవకాశం ఉందని సమాచారం. ఫిబ్రవరి 11న పోలింగ్ నిర్వహించనున్నట్లు,

# టీవీ సీరియల్‌లా సాగుతున్న సిట్ విచారణ

- ఫోన్ ట్యాపింగ్ దొంగలను పట్టుకోని ప్రభుత్వం
- కెసిఆర్ కుటుంబం ఎందరి జీవితాలనో నాశనం చేసింది
- కేంద్రమంత్రి బండి సంజయ్ ఆరోపణలు

# ఇరాన్‌పై యుద్ధమేఘాలు!

## భారీగా అమెరికా మోహరింపులు

- పశ్చిమాసియాకు తరలుతున్న సైన్యం
- నౌకలు, యుద్ధ విమానాలు, జలాంతర్గాములు
- స్వయంగా ధ్రువీకరించిన ట్రంప్

వాషింగ్టన్: ఇరాన్‌పై యుద్ధానికే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయించుకున్నారా? పాలస్తీనాలో యుద్ధానికి తెర దించేందుకు 'శాంతి బోర్డు' ఏర్పాటును ప్రకటించిన మర్నాడే పశ్చిమా



# మేడారం జాతరకు కేంద్రం భారీ సహాయం

- రూ.3 కోట్ల 70 లక్షల నిధుల విడుదల
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చొరవతో మంజూరు

# జనగణనకు కేంద్రం రంగం సిద్ధం

- 33 ప్రశ్నలతో వివరాల సేకరణ
- గెజిట్ విడుదల చేసిన సర్కార్



# జనగణనకు కేంద్రం రంగం సిద్ధం

**న్యూఢిల్లీ,సూర్య ప్రతినిధి** దేశ వ్యాప్తంగా జనగణనకు రంగం సిద్ధమైంది. రెండు దశల్లో జనగణన చేపట్టాలని ఇప్పటికే కేంద్రం ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. జనగణనలోనే కులగణన కూడా కేంద్రం చేపట్టనుంది. 2026 ఏప్రిల్ 1 నుంచి తొలిదశ జనగణన ప్రారంభం కానుంది. తొలిదశలో గృహ గణన కోసం కేంద్ర హోం శాఖ ప్రశ్నావళిని రూపొందించింది. 33 ప్రశ్నలతో మోదీ సర్కార్ గెజిట్ విడుదల చేసింది. ఇంటి వివరాలతో పాటు ఇంటర్‌నెట్, మొబైల్ ఫోన్లు, కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌ల వాడకం, వాహన వినియోగం వంటి వివరాలు కూడా సేకరించాలని ఆదేశించింది. కుటుంబంలో ఎవరెవరు ఏయే పని చేస్తున్నారో స్పష్టమైన వివరాలు సేకరించాల్సిదే కేంద్రం తేల్చి చెప్పింది.

# వచ్చేనెల 11న మున్సిపోల్స్?




ఓటింగ్ లో సమస్యలు తలెత్తిన పోలింగ్ స్టేషన్లలో మరుసటి రోజు అంటే ఫిబ్రవరి 12న రీ పోలింగ్ నిర్వహించాలని ఎన్నికల సంఘం నిర్ణయించినట్లు, ఓట్ల లెక్కింపును ఫిబ్రవరి 13న చేపట్టాలని ఈసీ ప్రాథమికంగా నిర్ణయించినట్లు తెలుస్తోంది.

**శివరాత్రికి కొత్త పాలకవర్గాలు..**

ఫిబ్రవరీ 15న శివరాత్రి పండుగ ఉంది. ఈలోపు మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని ఎన్నికల సంఘం భావిస్తోంది. అంటే పోలింగ్, కౌంటింగ్ నూతన పాలక వర్గాల ప్రమాణ స్వీకారం, చైర్మన్, మేయర్ ఎన్నికల ప్రక్రియ మొత్తం శివరాత్రి ముందు రోజే పూర్తిచేసేలా ఈసీ తన షెడ్యూల్ ను తయారు చేసుకున్నట్లు అధికార వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఈ మేరకే ఈనెల 27న ఎన్నికల షెడ్యూలు ప్రకటించేందుకు ఎన్నికల కమిషన్ కసరత్తు చేస్తున్నట్లు తెలిసింది. షెడ్యూలు ప్రకటించిన రెండు, మూడు రోజుల్లో ఎన్నికల నోటీఫికేషన్ జారీ చేసి, అదే రోజు నుంచే నామినేషన్ లను స్వీకరించనున్నట్లు సమాచారం. ఎన్నికల ప్రచారం ఫిబ్రవరి 9 సాయంత్రం ముగియనుంది. 14వ తేదీన నూతన పాలక వర్గాలతో ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే, చైర్మన్, మేయర్ ఎన్నికలను సైతం పూర్తి చేయాలని ఈసీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఎక్కడైడా కోరం లేకుండా చైర్మన్, మేయర్ ఎన్నికలకు ఆటంకం ఏర్పడితే వాటికి ప్రత్యేకంగా ఎన్నికలు నిర్వహించే యోచనలో ఉన్నట్లు సమాచారం.

# భయపడేదే లేదు

ప్రజల దృష్టి మరల్చేందుకే ఈ డ్రామాలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. విచారణ పేరుతో సీఎం రేవంత్‌రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆగ్రహించారు. ఫోన్ ట్యాపింగ్ పేరుతో కాలక్షేపం చేస్తున్నారని విమర్శించారు. లీకులతో వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారని ఫైర్ అయ్యారు. లీకులతో తమకు సంబంధం లేదని అధికారులు చెబుతున్నారని మాజీ మంత్రి కేటీఆర్ ప్రస్తావించారు. కొంతమంది హీరోయిన్ల ఫోన్లు ట్యాప్ చేసి.. బెదిరించామని బయట ప్రచారం జరుగుతోందని చెప్పుకొచ్చారు. ఇది వాస్తవమా? కాదా? అని సిట్‌ను తాను అడిగానని తెలిపారు. ఆ వార్తలు అవాస్తవమని అధికారులు చెప్పారని స్పష్టం చేశారు. అవాస్తవాలు ప్రచారం చేసే వారిపై చర్యలేవీ అని తాను ప్రశ్నించానని అన్నారు. ఇప్పుడు తమ ఫోన్లు ట్యాప్ కావటం లేదా అని అధికారులను నిలదీశానని తెలిపారు. తన ప్రశ్నలకు సిట్ అధికారులు నీళ్లు నమిలారని విమర్శించారు. అడిగిన ప్రశ్నలే మళ్లీ మళ్లీ అడిగి వేధించారని ధ్వజమెత్తారు. విచారణ పేరుతో వేధించడం తప్ప.. వీళ్లు చేసేదేమీ లేదని ఎద్దేవా చేశారు. సింగరేణి టెండర్లలో దొంగలు దొరికారని ఆరోపణలు చేశారు.పారిశ్రామికవేత్తకు గన్ పెడితే సిట్ ఎందుకు వేయరు..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. సీఎం రేవంత్‌రెడ్డి తన మంత్రుల, సన్నిహితుల దోపిడీపై సిట్ వేయరా,,? అని నిలదీశారు. న్యాయం, ధర్మం అందరికీ ఒకేలా ఉండాలని చెప్పుకొచ్చారు. సెలక్టివ్‌గా లీకులు ఇచ్చి తప్పుడు ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. తనను ఎవరితోనూ కలిపి అధికారులు విచారించలేదని చెప్పుకొచ్చారు. ఈ విచారణలో తాను తప్ప మరే రావు లేరని తెలిపారు. తనను విచారణకు మళ్లీ పిలుస్తామని అధికారులు అన్నారని... బాధ్యత గల ప్రతిపక్షంగా ఏ విచారణకైనా సహకరిస్తామని మాజీ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు.

# ఇరాన్‌పై యుద్ధమేఘాలు!

సియాను మరోసారి రణరంగంగా మార్చ బోతున్నారా? ఆ దిశగా సర్వసన్నాహాలూ శరవేగంగా జరిగిపోతున్నాయా? జరుగుతున్న పరిణామాలు, ట్రంప్ వ్యాఖ్యలను బట్టి చూస్తుంటే అవుననే సమాధానమే వస్తోంది. అమెరికా యుద్ధనౌకలు, యుద్ధవిమానాలు భారీ స్థాయిలో పశ్చిమాసియా వైపు కదులుతున్నాయి. వాటితో పాటు పదాతి సైన్యాన్ని కూడా అమెరికా మోహరిస్తోంది. ఇజ్రాయెల్ కూడా ఐరన్‌డోమ్‌తో పాటు తన రక్షణ వ్యవస్థలన్నింటినీ యుద్ధ ప్రాతిపదికన పటిష్టపరుచుకుంటోంది! దాంతో పశ్చిమాసియాపై మరోసారి యుద్ధ మేఘాలు దట్టంగా కమ్ముకుంటున్నట్టే కనిపిస్తోంది. యుద్ధ నౌకలు, డిస్ట్రాయర్లు, జలాంతర్గాములు, యుద్ధ విమానాలతో కూడిన భారీ సైనిక పటాలాన్ని ఇరాన్ దిశగా అమెరికా తరలిస్తోంది! ఇటీవలి దాకా దక్షిణ చైనా సముద్రంలో లంగరేసిన యూఎస్ఎస్ అబ్రహం లింకన్ విమానవాహక యుద్ధనౌక అరేబియా సముద్రం కేసి కదులుతోంది. అది జనవరి 20 నాటికే మలక్కా జలసంధిని దాటి హిందూ మహాసముద్రంలోకి ప్రవేశించింది. ఆ తర్వాత నౌక తన ఆటోమాటిక్ ఐడెంటిఫికేషన్ సిస్టమ్‌ను ఆఫ్ చేయడం గమనార్హం. దాంతో ప్రస్తుతం అదెక్కడున్నదీ గుర్తించే వీల్లేకుండా పోయింది. గంటకు 20 నాటికల్ మైళ్లకు మించిన వేగంతో ప్రయాణిస్తున్న నేపథ్యంలో శుక్రవారానికే ఆ నౌక అరేబియా సముద్రంలోకి ప్రవేశించినట్టు భావిస్తున్నారు. ఇరాన్‌లోని లక్ష్యాలను ఢీకొట్టాలంటే అది ఉత్తర అరేబియా సముద్రంలో లంగరు వేయాల్సి ఉంటుంది. పలు డిస్ట్రాయర్ నౌకలు, అణ్వాయుధాలతో కూడిన జలాంతర్గాములు, యుద్ధ విమానాలు అబ్రహం లింకన్‌తో పాటు తరలి వెళ్తున్నాయి. దానిపై కనీసం 60 దాకా అత్యాధునిక ఎఫ్/ఏ18 యుద్ధ విమానాలున్నట్టు సమాచారం.

# అడకత్తెరలో ఆ 10 మంది!

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక తొలి రెండు పర్యాయాలు అధికారం దక్కించుకున్న కేసీఆర్.. విచ్చలవిడిగా ఫిరాయింపులను ప్రోత్సహించారు. నాటి ప్రతిపక్ష కాంగ్రెస్ తోపాటు టీడీపీ సభ్యులనూ బీఆర్ఎస్ లో చేర్చుకున్నారు. చివరికి కమ్యూనిస్టు పార్టీని కూడా వదల్లేదు. అంతేకాదు.. కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ లో చేరిన తలసాని శ్రీనివాస్ యాదవ్, సబితా ఇంద్రారెడ్డి వంటి వారికి మంత్రి పదవులు కూడా ఇచ్చారు. అయినా.. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు చట్టపరంగా ఎటువంటి ఇబ్బందులు రాలేదు. మూడింట రెండొంతులు అనే నిబంధన వారిని కాపాడింది. ఆయా పార్టీల నుంచి రెండొంతుల కంటే ఎక్కువ మందే బీఆర్ఎస్ లో చేరడంతో వారిపై అనర్హత వేటు పడలేదు. కాంగ్రెస్ పార్టీ కోర్టుకు వెళ్లినా ప్రయోజనం లేకపోయింది.

**రెండొంతుల మంది చేరనందునే..**

ప్రస్తుతం బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి కూడా మూడింట రెండొంతుల మందిని చేర్చుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి భావించారు. కానీ, బీఆర్ఎస్ తరపున ఏకంగా 34 మంది ఎమ్మెల్యేలు గెలుపొందారు. వారిలో రెండొంతుల మంది అంటే కనీసం 23 మంది పార్టీ ఫిరాయిస్తేనే ఎవరిపైనా అనర్హత వేటు పడకుండా ఉంటుంది. అయితే 10 మంది ఎమ్మెల్యేలు మాత్రమే కాంగ్రెస్ లో చేరడంతో వారిపై బీఆర్ఎస్ న్యాయపోరాటానికి దిగింది. నైతికంగా చూస్తే బీఆర్ఎస్ కు ఆ హక్కు లేకపోయినా.. చట్టపరంగా పోరాడే హక్కు మాత్రం ఉంది. దీంతో ఫిరాయింపు ఎమ్మెల్యేలపై వేటు వేయాల్సిందేనంటూ పట్టుబడుతోంది. మరికొంతమంది ఎమ్మెల్యేలను లాగడం ద్వారా ఈ ప్రమాదం లేకుండా చూడాలని రేవంత్ రెడ్డి భావించారు. కానీ, బీఆర్ఎస్ నుంచి వచ్చిన వారికి, పాత కాంగ్రెస్ నేతలకు పొసగని పరిస్థితి నెలకొంది. పలు చోట్ల ఫిరాయింపు ఎమ్మెల్యేలకు, ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున వారిపై పోటీ చేసి ఓడిపోయిన వారికి వైరం ఏర్పడింది. కొత్తవారిని కాంగ్రెస్ నేతలు సహించని పరిస్థితి తలెత్తింది. దీంతో ఇతర ఎమ్మెల్యేలు కూడా కాంగ్రెస్లో చేరే విషయంలో వెనకడుగు వేయాల్సి వచ్చింది. ఇదే అదనుగా 10 మంది ఫిరాయింపు ఎమ్మెల్యేలపై బీఆర్ఎస్ న్యాయపోరాటం ప్రారంభించింది. కేసు సుప్రీంకోర్టు దాకా వెళ్లడంతో దీనిపై ఏదో ఒకటి తేల్చాల్సిన తప్పనిసరి పరిస్థితి స్పీకర్ పై పడింది. జాప్యం చేస్తున్నారన్న కారణాలతో స్పీకర్ కూడా కోర్టు నోటీసులు అందుకోవాల్సివచ్చింది. దీంతో వారంతా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలేనంటూ స్పీకర్ తీర్పులు ఇవ్వడం మొదలుపెట్టారు. ఇప్పటివరకు ఎనిమిది మంది ఎమ్మెల్యలేపై విచారణ పూర్తికాగా, మరో ఇద్దరు ఎమ్మెల్యేల వ్యవహారం పెండింగ్ లో ఉంది.

**స్థానిక నేతలతో విభేదాలు తారస్థాయికి..**

ఇప్పటికే మెడపై అనర్హత కత్తి వేలాడుతుండడంతో ఆందోళనలో ఉన్న ఫిరాయింపు ఎమ్మెల్యేలకు.. స్థానిక కాంగ్రెస్ నేతలతో విభేదాలు తీవ్ర స్థాయికి చేరాయి. ఎమ్మెల్యేల నీడను కూడా సహించలేని స్థితికి అక్కడి నేతలు వచ్చారు. తాజాగా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి విషయంలో ఇదే జరిగింది. నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ సమావేశానికి ఎమ్మెల్యే సంజయ్ ని పార్టీ నాయకత్వం పిలవడంతో ఆయన హాజరయ్యారు. కానీ, దీనిని సహించలేని జీవన్ రెడ్డి తీవ్ర నిరసన తెలిపారు. సమావేశం మధ్యలోనే వెళ్లిపోయారు. మరోవైపు పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి.. స్థానిక కాంగ్రెస్ నేతలతో పొసగక తాను కాంగ్రెస్ లో చేరి తప్పు చేశానని బహిరంగంగానే అన్నారు. మునిసిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఇలాంటి పరిస్థితులే దాదాపు 10 మంది ఫిరాయింపు ఎమ్మెల్యేలకూ ఎదురవుతున్నాయి. దీంతో తాము ఎటూ కాకుండా పోయామన్న వేదనలో వారు ఉన్నారు. నైతికంగా ఇది తమ రాజకీయ భవిష్యత్తుపై ప్రభావం చూపుతుందని ఆందోళన చెందుతున్నారు.

# ఇంకెన్నాళ్లీ డైవర్షన్ పాలిటిక్స్

**హైదరాబాద్, సూర్య ప్రతినిధి :** సీఎం రేవంత్‌వి డైవర్షన్ పాలిటిక్స్ అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సెటైర్లు గుప్పించారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు శుక్రవారం మీడియాతో మాట్లాడారు. నాడు కోల్ స్కాం యూపీఏ ప్రభుత్వ పతనానికి కారణమైందని ప్రస్తావించారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వ పతనానికి కోల్ స్కాం నాందిగా మారిందని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి బామ్మర్ది బాగోతం బయటపెట్టినందుకే నోటీసులు పంపించారని చెప్పుకొచ్చారు. కోల్ స్కాంపై సీబీఐ లేదా సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ఉడత బెదిరింపులకు భయపడేది లేదని హరీశ్‌రావు హెచ్చరించారు. ధైర్యం ఉంటే సిట్ విచారణ వీడియో బయటపెట్టాలని సవాల్ విసిరారు. లీకులతో ప్రభుత్వాన్ని ఎంతకాలం నడుపుతారని ప్రశ్నించారు. సీఎం రేవంత్‌రెడ్డి వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. సిట్.. పొట్టు.. లట్టుకి భయపడేది లేదని ఎద్దేవా చేశారు. మీ అవినీతిని బయటపెట్టే వరకు ఊరుకునేది లేదని హెచ్చరించారు. సింగరేణిలో సోలార్ పవర్ స్కాం బయటపడిందని ఆరోపించారు. నాడు సింగరేణి సిరుల గనిగా ఉండేదని తెలిపారు. నేడు సింగరేణి సృజన్ గనిగా మారిందని విమర్శలు చేశారు. మంత్రుల మధ్య వాటాల పంచాయతీ నడుస్తోందని ఆరోపించారు. మంత్రుల పంచాయతీ కాంగ్రెస్‌కు ఉరితాడులా మారిందని ఆక్షేపించారు. సృజన్ వ్యవహారం బయటపెట్టిన తర్వాత.. కాంగ్రెస్ ప్రభుత్వానికి కంటిమీద కునుకు లేదని విమర్శించారు. అవినీతిని కప్పిపుచ్చుకునేందుకే సిట్ నోటీసుల పేరుతో డ్రామాలు ఆడుతున్నారని హరీశ్‌రావు ఆగ్రహించారు. సిట్ విచారణపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. లోపల ఏదో జరుగుతోందని తప్పుడు లీకులు ఇస్తున్నారని ఆరోపించారు. లీకులతో వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. కట్టుకథలతో ఇంకెన్నాళ్లు ప్రభుత్వాన్ని నడుపుతారని నిలదీశారు. సీఎం రేవంత్‌రెడ్డి బంధువు భూ కుంభకోణాన్ని ఆధారాలతో సహా బయటపెట్టామని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. ఆధారాలతో సహా బయటపెట్టేసరికి ప్రభుత్వానికి కంటిమీద కునుకు లేకుండా అయ్యిందని ఎద్దేవా చేశారు. కుంభకోణం ఎలా బయటకు వచ్చిందని వారంతా తలలు పట్టుకుంటున్నారని తెలిపారు. సింగరేణిలో 107 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్‌లో పెద్ద కుంభకోణం జరిగింది. ఎంఎస్ఎంఈలు పాల్గొనకూడదని మూడింటికి కలిపి ఒకేసారి టెండర్లు పిలిచారు. సోలార్ పవర్ టెండర్ అనుమతులు కఠినం చేశారు. ప్రభుత్వం అనుకున్న వారికి టెండర్లు కట్టబెట్టేందుకు నిబంధనలు మార్చారు. దేశ వ్యాప్తంగా ఒక మెగావాట్ సోలార్ పవర్ ఉత్పత్తికి రూ. 3కోట్లు అవుతుంది.

# మేడారం జాతరకు కేంద్రం భారీ సహాయం

**న్యూఢిల్లీ,సూర్య ప్రతినిధి** ఎట్టకేలకు మేడారం జాతరకు కేంద్రం భారీ సహాయాన్ని అందించింది. కేంద్ర ప్రభుత్వం రూ.3 కోట్ల 70 లక్షల నిధులను విడుదల చేసింది. గిరిజన కుంభమేళాగా ప్రసిద్ధి చెందిన, ఆసియాలోనే అతిపెద్ద గిరిజన పండుగ అయిన మేడారం జాతరకు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి చొరవతో ఈ నిధులను విడుదల చేసింది. కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ, గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖలు సంయుక్తంగా నిధులు మంజూరు చేశాయి. రెండేళ్లకు ఒకసారి నిర్వహించే మేడారం జాతరకు దేశ వ్యాప్తంగా కోట్లాది మంది భక్తులు తరలివస్తుండటంతో.. భక్తులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా ఈ నిధులను విడుదల చేసినట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది.కేంద్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో 'గిరిజన సర్క్యూట్' పథకం కింద ఇప్పటికే మేడారం పరిసర ప్రాంతాల్లో పర్యాటక అభివృద్ధి పనులు చేపట్టిన విషయం తెలిసిందే. ఈ పథకం కింద గతంలో సుమారు రూ.80 కోట్ల వ్యయంతో ములుగు, లక్నవరం, మేడారం, తాడ్వాయి, దామరవాయి, మల్లూరు, బొగత జలపాతం వంటి ప్రాంతాల్లో పర్యాటకులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, అభివృద్ధి పనులు కల్పించారు. రోడ్లు, వసతి సౌకర్యాలు, పర్యాటక సమాచార కేంద్రాలు, ఇతర సదుపాయాలు కల్పించడంతో ఈ ప్రాంతాలకు పర్యాటక ఆకర్షణ మరింత పెరిగింది. సమ్మక్క – సారలమ్మల జాతరగా ప్రసిద్ధి చెందిన మేడారం జాతర గిరిజన సంప్రదాయాలు, విశ్వాసాలకు ప్రతీకగా నిలుస్తోంది. ప్రతి జాతరతో భక్తుల సంఖ్య పెరుగుతుండటంతో కేంద్ర ప్రభుత్వం నిరంతరంగా సహకారం అందించడం గిరిజన సంస్కృతి పరిరక్షణకు తోడ్పడుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. యునెస్కో ప్రపంచ వారసత్వ హోదా పొందిన రామప్ప దేవాలయం అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం రూ.140 కోట్లను వెచ్చిస్తోంది. రామప్ప ఆలయం, మేడారం జాతర, పరిసర అటవీ ప్రాంతాలు అన్నింటినీ కలిపి తెలంగాణ గిరిజన, ఆధ్యాత్మిక పర్యాటకానికి ప్రత్యేక గుర్తింపునిచ్చేలా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. అమ్మవార్లకు బంగారం(బెల్లం) సమర్పించి మొక్కులు తీర్చుకునేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి, పొరుగు రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు మేడారం జాతరకు తరలివస్తుంటారు. ఈ నేపథ్యంలో భక్తుల రవాణా సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే శాఖ జాతర జరిగే నాలుగు రోజుల పాటు 30 ప్రత్యేక రైళ్లను నడుపుతోంది. ఈ రైళ్ల ద్వారా తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల నుంచి భక్తులు సులభంగా మేడారం చేరుకునేలా ఏర్పాటు చేశారు.

# టీవీ సీరియల్‌లా సాగుతున్న సిట్ విచారణ

**కరీంనగర్,సూర్య ప్రతినిధి** ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణ సీరియల్‌లా కొనసాగుతోందని కేంద్రమంత్రి బండి సంజయ్ ఎద్దేవా చేశారు. దొంగే దొంగ అన్నట్లు కేటీఆర్ వ్యవహారం ఉందన్నారు. కరీంనగర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో సంజయ్ మాట్లాడారు. సిట్ విచారణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం నాటకాలాడుతోందని విమర్శించారు. కేటీఆర్ సిరిసిల్ల కేంద్రంగా అక్రమంగా ఫోన్లు ట్యాప్ చేయించారు. ఆయన చేసిన దారుణాలతో కొన్ని కుటుంబాలు మునిగాయి. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎలాంటి అరెస్టులు జరగవు. కేసీఆర్ కుటుంబసభ్యులను అరెస్ట్ చేసే ధైర్యం ఈ ప్రభుత్వానికి లేదని తేలిపోయింద న్నారు. దేశభద్రత కోసం జరిగే ట్యాపింగ్‌కు..తెలంగాణలో జరిగిన ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధమే లేదు. మావోయిస్టుల పేరుతో హీరోయిన్లు, వ్యాపారులు, రాజకీయ నేతలు, జడ్జీల ఫోన్లు ట్యాప్ చేశారు. సిట్‌లో మంచి అధికారులు ఉన్నారు.. కానీ ప్రభుత్వం వారికి స్వేచ్ఛను ఇవ్వడం లేదన్నారు. ఈ కేసులో ఒక్క రాజకీయ నేతనైనా అరెస్ట్ చేశారా అని ప్రశ్నించారు. మా ప్రభుత్వం అధికారంలో ఉండి ఉంటే కేసీఆర్ కుటుంబ సభ్యులపై చర్యలు



చేపట్టేవాళ్లం. తప్పు చేసిన నేతలు, అధికారులను అరెస్ట్ చేయాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో చాలా మంది పారిశ్రామిక వేత్తలను బెదిరించి కోట్లు వసూలు చేశారని ఆరోపించారు. సినిమా హీరోయిన్ల ఫోన్లను ట్యాప్ చేసి లాభపడ్డారని ఆరోపించారు. స్వయంగా తన ఫోన్ ట్యాప్ అయిందని సీఎం,పలువురు మంత్రులే చెప్పారన్నారు.. జడ్జిల ఫోన్లు, ప్రతిపక్ష నేతల ఫోన్లు కూడా ట్యాపింగ్ చేశారని బండి సంజయ్ చెప్పారు. కేసీఆర్ కుటుంబమే ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడిందన్నారు బండి సంజయ్. ఎలక్టోర్ బాండ్ల పేరుతో బీఆర్ఎస్ కోట్లు వసూలు చేసిందన్నారు. ఎంత మంది ఆస్తులను జప్తు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. మాజీ పోలీస్ అధికారి ప్రభాకర్ రావును కాపాడేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆరోపించారు. ఇంత హడావుడి చేస్తున్న సిట్ ఏం సాధించిందని బండి సంజయ్ ప్రశ్నించారు. ఇప్పటి వరకు ఒక్క రాజకీయ నేతను అరెస్ట్ చేయలేదన్నారు. కాంగ్రెస్ కొండను తవ్వి ఎలుకను పట్టుకోలేకపోతుందన్నారు. ఫోన్ ట్యాపింగ్ తో వేల కోట్ల రూపాయలు చేతులు మారాయని ఆరోపించారు. సిట్ విచారణ పేరుతో ప్రభుత్వం టైం పాస్ చేస్తుందన్నారు బండి సంజయ్ . స్వయంగా కేసీఆర్ కూతురే ఫోన్ ట్యాప్ అయిందని చెప్పిందన్నారు. కేసీఆర్ భయానికి యాచకులు కూడా వాట్సప్ కాల్స్ మాట్లాడుతున్నారని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలోనే ఫోన్ ట్యాపింగ్ పై కంప్లైంట్ చేశానని బండి సంజయ్.

### టా.ప్రా హుజూరాబాద్ యూనిట్ ఆధ్వర్యంలో

# డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

## టా.ప్రా కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్



**హుజూరాబాద్, జనవరి 23(ప్రభాత సూర్య):** తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (టా.ప్రా) హుజూరాబాద్ యూనిట్ ఆధ్వర్యంలో డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం శుక్రవారం హుజూరాబాద్ పట్టణంలోని స్థానిక ఏటీవో కార్యాలయ ఆవరణలో జరిగింది. ఈ కార్యక్రమానికి హుజూరాబాద్ టా.ప్రా శాఖ అధ్యక్షుడు భారత ప్రభాకర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఏటీవో తోట సోనియా, ఎస్టీఓ పత్యం శివరామ కృష్ణ టా.ప్రా డైరీ, క్యాలెండర్?ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాల్గొన్న టా.ప్రా కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణకు చొరవ చూపిన హుజూరాబాద్ యూనిట్‌ను అభినందించారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి ధర్నాలు, నిరసనలు, రిలే నిరాహార దీక్షల రూపంలో టా.ప్రా నిరంతర పోరాటం సాగిస్తోందని తెలిపారు. మార్చి 2024 నుంచి పదవీ విరమణ పొందిన ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించడంలో రాష్ట్ర ప్రభుత్వం తాత్సారం చేస్తోందని విమర్శించారు. పెన్షనర్లకు వెంటనే రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర టా.ప్రా ఆదేశాల మేరకు పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టా.ప్రా హుజూరాబాద్ యూనిట్ ప్రధాన కార్యదర్శి చీకట్ల సమ్మయ్య, కోశాధికారి మండల వీరస్వామి, ఉపాధ్యక్షులు తాటిపాముల కనుకయ్య, గౌరీశెట్టి సాంబయ్య, బొంగోని వెంకటయ్య, బీసీ జేఏసీ నాయకులు సందేల వెంకన్న, ఇప్పకాయల సాగర్, పల్లె సతీష్ గౌడ్, మహమ్మద్ ఖలీల్ హుస్సేన్, సురేష్, టా.ప్రా బాధ్యులు దొంత హరికిషన్, చొల్లేటి మల్లారెడ్డి, పెద్దపేట రమేష్, గూడూరి స్వామిరెడ్డి, గాజర్ల బుచ్చిరాజం, తౌటం సంపత్ కుమార్, పి. సత్యనారాయణ, చాడ సమ్మిరెడ్డి, కే. రాజిరెడ్డి, మంతెన సుదర్శన్, కందుల ఆదిరెడ్డి, లింగయ్య, గరవేన శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## పిల్లలను పరీక్షలకు సంసిద్ధం చేయాలి

### కళాశాల ప్రిన్సిపాల్ మాతెశ్వరి

**సంస్థాన్ నారాయణపురం, జనవరి 23(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులను కళాశాలకు సక్రమంగా తల్లిదండ్రులు పంపించాలని ఇంటివద్ద వారి పిల్లలను పరీక్షలకు సంసిద్ధం చేయాలని పరీక్షలు సమీపిస్తున్నందున వారి పైన ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తల్లిదండ్రులను కోరారు. తల్లిదండ్రులు ప్రిన్సిపల్, అధ్యాపకుల సలహాలు సూచనలను పాటిస్తూ విద్యార్థులను పరీక్షలకు సంసిద్ధం చేస్తామని తెలిపారు .ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వారి వారి రంగాల్లో విజయం సాధించిన వారి తల్లిదండ్రులను కళాశాల ప్రిన్సిపల్ మాతెశ్వరి, లైబ్రేరియన్ మంగ్యానాయక్, కళాశాల ఉపన్యాసకులు ఇతర సిబ్బంది కలిసి సన్మానించడం జరిగింది.

# త్యాగ ఫలాలు అందేవరకు పోరాడుతాం

**తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల సోమయ్య.. తెలంగాణ ఉద్యమకారుడు తునికిపాటి చారికి సన్మానం**



ఖమ్మం( సూర్య ప్రతినిధి ): ఎన్నో త్యాగాలు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకుంటే ఆ ఫలాలు ఉద్యమకారుల కుటుంబాలకు అందలేదని అవి అందేవరకు విశ్రమించమని తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల సోమయ్య అన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు తునికిపాటి చారికి తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. నేలకొండపల్లి మండల పరిధిలోని అరెగూడెంలో తునికిపాటి చారి ఇంట్లో జరిగిన శుభకార్యానికి పలువురు ఉద్యమకారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో అరెగూడెం వార్డు మెంబర్ గా ఎన్నికైనందుకు తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక తరుపున సన్మానం చేశామని రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల సోమయ్య తెలిపారు. ఒక ఉద్యమకారుడు తలుచుకుంటే ఏమైనా చేయగలడని ఉద్యమకారుల ఆశయాలను సాదించేందుకు మరో పోరాటానికి సిద్ధం కావాలని సోమయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జంపాని అంజయ్య కుక్క సత్యం ఉల్లోజు వెంకన్న బొలికొండ పాపయ్య కుర్రి ముత్తయ్య ఎల్ రామస్వామి గుమ్మ సీతమ్మ మేర నాగయ్య మీగడ రామారావు కాలింగ్ గురవయ్య భువనగిరి నరసింహారావు మందడి వెంకటేశ్వర్లు పందిటి వెంకటేశ్వర్లు కలకోట అరుణ వడ్డేబోయిన వెంకటేశ్వర్లు జగన్ బిక్షమా చారి తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ మార్కెట్లో ఎల్లోమిర్చికి అత్యధిక ధర

### సంతోషం వ్యక్తం చేసిన రైతు మనోహర్ గౌడ్





**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి23:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం పన్యాల గ్రామానికి చెందిన యువరైతు మనోహర్ గౌడ్ మూడు సంవత్సరాలుగా తనకున్న రెండెకరాల పొలంలో ఎల్లో మిర్చి సాగు చేస్తూ అత్యధిక లాభాలు గడిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రైతు మనోహర్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా తను ఈ పంట పండిస్తున్నట్లు తెలిపారు.ఐతే ఎల్లోమిర్చి పండిస్తే దిగుబడి బాగానే వచ్చినా ఈ సంవత్సరం అత్యధిక వర్షపాతం కారణంగా దిగుబడి సరిగా రాలేదని తెలిపారు.అయినప్పటికీ మార్కెట్లో ఎల్లో మిర్చి ధర కింటాలుకు 42,500 రూపాయలు పలికిందన్నారు.తను ఆశించిన విధంగా ధర పలకడంతో రైతు మనోహర్ సంతోషం వ్యక్తం చేశారు. కాగ ఎల్లో మిర్చి పండించడం వల్ల ఆదాయానికి తగ్గట్టుగానే ఖర్చులు కూడా ఉంటాయని రైతు స్పష్టం చేశారు.ఎల్లో మిర్చి సాగుచేసే రైతులకు ఏవైనా సలహాలు సూచనలు అవసరమైతే తాను తనకు తెలిసిన సలహాలు సూచనలు ఇస్తానని రైతు మనోహర్ పేర్కొన్నారు.ఎల్లో మిర్చి కి 42,500 రూపాయలు కింటాలుకు పలకడంతో నర్సాపూర్ నియోజకవర్గంలోని రైతులందరూ ఆశ్చర్యపోయారు.

## సరస్వతి శిశు మందిర్‌లో వైభవంగా వసంత పంచమి

**చిన్నారుల అక్షరాభ్యాసాలతో పాఠశాలలో సందడి**




**నల్గొండ ప్రభాత సూర్య :** నల్గొండ పట్టణం రవీంద్ర నగర్, చిన్న వెంకటరెడ్డి ఫంక్షన్ హాల్ ఎదురుగా శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో శుక్రవారం వసంత పంచమి వేడుకలు ఎంతో ఘనంగా జరిగాయి. చదువుల తల్లి, జ్ఞాన ప్రదాత అయిన సరస్వతీ దేవి జన్మదినాన్ని పురస్కరించుకుని స్థానిక పాఠశాలల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ పవిత్రమైన రోజున చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తే విద్యాబుద్ధులు బాగా అబ్బుతాయని విద్యార్థుల తల్లిదండ్రుల, టీచర్ల దృష్టిలో ఉంచుకుని, తమ చిన్నారులతో పెద్ద సంఖ్యలో పాఠశాలకు తరలివచ్చారు. ఈ సందర్భంగా అర్చకులు అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు, విశేష పూజలు మరియు అభిషేకాలు నిర్వహించారు.?భక్తిశ్రద్ధలతో 'ఓం'కారం..ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పండితులు వేద మంత్రోచ్చారణల నడుమ చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. శ్రీ సరస్వతి శిశు మందిరిలో నేడు రేపు, ఉచితంగా అడ్మిషన్లు తీసుకోబడునని తెలిపారు తల్లిదండ్రులు తమ పిల్లల చేతులు పట్టుకుని పలకపైన, బియ్యంలోనూ 'ఓం'కారాన్ని దిద్దించి వారి విద్యాజీవితానికి నాంది పలికారు. చిన్నారుల కిలకిలారావాలతో, భక్తుల రద్దీతో పాఠశాల ప్రాంగణాలు కిటకిటలాడాయి. ఈ కార్యక్రమంలో సావిత్రి, ముఖ్య అతిథులు దోసపాటి శ్రీనివాస్, సమితి అధ్యక్షులు, పరమాత్మ కార్యదర్శి, గోవిందు సుధాకర్ లక్ష్మీనారాయణ, సత్యం, సుధారాణి విద్యార్థులు, తల్లిదండ్రులు, మరియు స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## త్వరలో బిఆర్ ఏఓయూ అల్యూమినియం సమ్మేళనం-

### డాక్టర్ బి.ధర్మ నాయక్

**నల్గొండ ప్రభాత సూర్య:** నల్లగొండ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో బిఆర్ఏఓయూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పది అధ్యయన కేంద్రాలలో డిగ్రీ,పీజీ విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థుల అల్యూమినియం) ఆత్మీయ సమ్మేలాన్ని త్వరలో నిర్వహిస్తున్నట్లు బిఆర్ఏఓయూ అల్యూమినియం నోడల్ అధికారి డాక్టర్ బి.ధర్మ నాయక్ తెలిపారు. నల్లగొండ రీజినల్ కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో డాక్టర్ బి.ధర్మ నాయక్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్ లర్ ఘంటా చక్రపాణి వచ్చిన కాలంలో విద్యారంగలో ఎన్నో మార్పులు తీసుకొచ్చారు. గ్రామీణ ప్రాంతం, గిరిజన, ఆదివాసీల అందరికి ఉచితంగా, అతీతక్కువ ఫీజుతో ఉన్నత విద్య ను అందించేందుకు ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్తున్నారని గుర్తు చేశారు. విద్యార్థులకు స్కాలర్షిప్ విధానం అమలు చేస్తూ చదువుతోపాటు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా నూతన కోర్సులను ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు.ఇప్పటి వరకు ఈ వర్సిటీ నుండి 10 లక్షల మంది గ్రాడ్యుయేట్లు పట్టాలు పొందార ని గుర్తుచేశారు. వర్సిటీని పూర్తిస్థాయి డిజిటల్ యూనివర్సిటీగా మారుస్తా మని, ఇప్పటికే అడ్మిషన్ల ప్రక్రియను ఆన్ లైన్ లో చేశామని వెల్లడించారు.త్వరలో నిర్వహించబోయే ఉమ్మడి నల్లగొండ జిల్లా పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి విసి ఘంటా చక్రపాణి ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని తెలిపారు. అదేవిధంగా అకడమిక్ డైరెక్టర్ పప్ప చక్రపాణి, రిజిస్ట్రార్ విజయ్ కృష్ణారెడ్డి, ఎల్ఎస్ఎస్టీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు ల సమన్వయం తో రాష్ట్రవ్యాప్తంగా పూర్వ విద్యార్థుల సమ్మేళన అన్ని జిల్లాల్లో నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. జిల్లాలో ఉన్న అల్యూమినియం విద్యార్థుల ను బలోపేతం కోసం కృషి చేస్తామని తెలిపారు. విలేకరుల సమావేశంలో నల్లగొండ రీజినల్ కోఆర్డినేటర్ డాక్టర్ అనిల్ కుమార్ బొజ్జ, మహిళా డిగ్రీ కళాశాల కోఆర్డినేటర్ డాక్టర్ రాజారామ్, అల్యూమినియం అధ్యక్షులు, సైదాబాబు, ఉపాధ్యక్షులు శివకుమార్ ప్రధాన కార్యదర్శి జిల్లా యాదయ్య తదితరులు ఉన్నారు

## రాంరెడ్డి పల్లి ప్రాథమిక పాఠశాలలో వసంత పంచమి వేడుకలు




**మర్రిగూడ జనవరి 23 ప్రభాతసూర్య:** మండల పరిధిలోని రాంరెడ్డి పల్లి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి విద్యా దేవత సరస్వతి దేవిని భక్తిశ్రద్ధలతో పూజించారు.ఈ సందర్భంగా నూతనంగా పాఠశాలలో చేరిన విద్యార్థులతో పాటు ఇతర విద్యార్థులకు సామూహికంగా ఓంకారంతో అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో ఉత్సాహంగా సాగింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజయ్య మాట్లాడుతూ, మానవ జీవితానికి అత్యుత్తమ బహుమతి అయిన జ్ఞానాన్ని అందించే విద్యా దేవత సరస్వతి దేవి గౌరవార్థంగా వసంత పంచమి పండుగను జరుపుకుంటామని తెలిపారు. ఈ రోజు ఎంతో పవిత్రమైనదని, ఏ కొత్త కార్యాన్ని ప్రారంభించినా శుభ ఫలితాలు కలుగుతాయని అన్నారు. ముఖ్యంగా విద్యాలయాలలో సరస్వతి దేవి పూజ నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతుందని పేర్కొన్నారు.ఈ రోజున అమ్మవారిని భక్తితో పూజిస్తే జ్ఞానం, ప్రతిభ, నైపుణ్యాలు వృద్ధి చెందుతాయని తెలిపారు. ఈ వేడుకలో ఉపాధ్యాయులు వెంకటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు



# నిబంధనలు ను పాటించండి ప్రాణాల ను రక్షించుకోండి....

**మాదాపూర్ ప్రభాత సూర్య :** మాదాపూర్ లో నీ అయ్యప్ప సొసైటీలో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు 'అరైవ్ అలైవ్' కార్యక్రమం ను శు క్రవారం నాడు నిర్వహించారు. మాదాపూర్ ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ ఏ.శ్రీధర్ కుమార్, ఆర్.ఐ.శ్రీకాంత్, ఎస్. ఐ.టి.వి.రావు బలరామ్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రోడ్డు నిబంధనల ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, రాంగ్ సైడ్ డ్రైవింగ్, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వంటి నిర్లక్ష్యపు చర్యల వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయని, దీనివల్ల అనేక కుటుంబాలు వీధిన పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం అనేది కేవలం చట్టం కోసం కాదని, అది వాహనదారుల ప్రాణ రక్షణ కోసమని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ట్రాఫిక్ నియమాలు పాటిస్తేనే ప్రమాదాలను అరికట్టవచ్చని, వాహనదారులు సురక్షితంగా ఇంటికి చేరినప్పుడే వారి కుటుంబాల్లో సంతోషం ఉంటుందని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు.

# న్యూస్ స్కూలులో వైభవంగా వసంత పంచమి


### గంట్ల అనంతరెడ్డి చైర్మన్




**నల్గొండ ప్రభాత సూర్య :** నల్గొండ పట్టణం వివేకానంద నగర్ న్యూస్ పాఠశాలలో శుక్రవారం వసంత పంచమి వేడుకలు ఎంతో ఘనంగా జరిగాయి. చిన్నారుల అభ్యాసాలతో పాఠశాలలో చదువుల తల్లి, జ్ఞాన ప్రదాత అయిన సరస్వతీ దేవి జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రిన్సిపాల్ తిరుమల్ రెడ్డి అధ్యక్షతన న్యూస్ పాఠశాలలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ పవిత్రమైన రోజున చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తే విద్యాబుద్ధులు బాగా అబ్బుతాయని విద్యార్థుల తల్లిదండ్రుల, టీచర్ల దృష్టిలో ఉంచుకుని, తమ చిన్నారులతో పెద్ద సంఖ్యలో పాఠశాలకు తరలివచ్చారు. ఈ సందర్భంగా అర్చకులు అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు, విశేష పూజలు మరియు అభిషేకాలు నిర్వహించారు.?భక్తిశ్రద్ధలతో 'ఓం'కారం..ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పండితులు వేద మంత్రోచ్చారణల నడుమ చిన్నారులకు అక్షరాభ్యాసం టీచర్లు పిల్లల చేతులు పట్టుకుని పలకపైన, బియ్యంలోనూ 'ఓం'కారాన్ని దిద్దించి వారి విద్యాజీవితానికి నాంది పలికారు. చిన్నారుల కిలకిలారావాలతో, పాఠశాల భక్తి దైవంతో కిటకిటలాడాయి. ఈ కార్యక్రమంలో తిరుమల్ రెడ్డి, స్పందన, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది. విద్యార్థులు, తల్లిదండ్రులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి కింటల్ బియ్యం అందజేసిన బిఎస్ఎన్ ఫౌండేషన్

### చైర్మన్ బాణావత్ సుధాకర్ నాయక్



గట్టుపల్ ప్రభాత సూర్య జనవరి23:గట్టుపల్.మండల కేంద్రంలోని దేవులతండకు చెందిన నేనావత్ సూర్య గట్టుప్పల మండల కేంద్రంలోని దేవులతండకు చెందిన నేనావత్ సూర్య జాను ఇటీవల అనారోగ్యం కారణంగా మరణించడం జరిగింది ఈ విషయం తెలుసుకున్న బిఎస?న్ ఫౌండేషన్ చైర్మన్ బానవత్ సుధాకర్ నాయక్ వారి కుటుంబానికి పరామర్శించి వారికీ అండగా నిలిచి వారి కుటుంబానికి 100 కేజీల బియ్యం అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఎస్ఎన్ ఫౌండేషన్ ఉపాధ్యక్షులు కరంటోతూ గోవర్ధన్ నాయక్ మరియు మాజీ ఎంపీటీసీ నేనావత్ బంతిలాల్ తండా పెద్దమనుషులు పాల్గొన్నారు మరణించడం జరిగింది ఈ విషయం తెలుసుకున్న బిఎస్ఎన్ ఫౌండేషన్ చైర్మన్ బానవత్ సుధాకర్ నాయక్ వారి కుటుంబానికి పరామర్శించి వారికీ అండగా నిలిచి వారి కుటుంబానికి 100 కేజీల బియ్యం అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఎస్ఎన్ ఫౌండేషన్ ఉపాధ్యక్షులు కరంటోతూ గోవర్ధన్ నాయక్ మరియు మాజీ ఎంపీటీసీ నేనావత్ బంతిలాల్ తండా పెద్దమనుషులు పాల్గొన్నారు

# బ్యాక్‌బోన్ శస్త్రచికిత్సతో మంచానికే పరిమితమైన యాదమ్మలిఆదుకునే దాతలు కావాలి

- భర్త మల్లయ్యకూ అనారోగ్యం - కుటుంబం తీవ్ర సంక్షోభంలో చికిత్స ఖర్చులు భరించలేని పరిస్థితి
- ఆదుకునే నాథుడు లేరని అక్క-అల్లుడి ఆవేదన
- ఏడవ తరగతి చదువుతున్న కుమార్తె భవిష్యత్తుపై మబ్బులు
- చికిత్సకు డబ్బులు లేక పదిహేను రోజులుగా చికిత్స కు అంతరాయం
- దాతలు ముందుకొచ్చి ఆదుకోవాలంటూ కుటుంబ సభ్యుల ఆవేదన





**చండూర్ జనవరి 23 ప్రభాతసూర్య:** నల్లగొండ జిల్లాచండూర్ మండలం కస్తాల గ్రామానికి చెందిన ఆకారపు యాదమ్మ బ్యాక్?బోన్ శస్త్రచికిత్స చేయించుకోవడంతో గత కొన్ని నెలలుగా పూర్తిగా మంచానికే పరిమితమైంది. నడవలేని స్థితిలో, రోజువారీ అవసరాలకూ ఇతరులపై ఆధారపడే పరిస్థితి ఆమెను తీవ్ర వేదనకు గురి చేస్తోంది.యాదమ్మ భర్త మల్లయ్య కూడా కాలుకు గాయం కావడం, షుగర్ వ్యాధితో బాధపడుతూ చికిత్స పొందుతున్నారు. దంపతులిద్దరూ అనారోగ్యంతో ఇబ్బంది పడుతుండ టంతో, కుటుంబాన్ని ఆదుకునే పరిస్థితి లేకుండా పోయింది.ఈ దుస్థితిని చూసిన యాదమ్మ అక్క, అల్లుడు సందీప్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. "ఇద్దరూ అనారోగ్యంతో బాధపడుతున్నా, వారికి సరైన ఆదాయం లేకపోవడం వల్ల చికిత్స ఖర్చులు ఐదు ఆరు లక్షలు అయిపోయాయి కానీ ఇంకా యాదమ్మ ఆరోగ్యం కుదుటపడాలంటే ఇంకా ఐదు ఆరు లక్షలు అవసరమని వైద్యులు యాదమ్మ కుటుంబ సభ్యులకు తెలిపారు భరించలేని పరిస్థితి నెలకొంది. ఈ కుటుంబాన్ని ఆదుకునే నాథుడు లేడు" అని వాపోయారు.ఇక యాదమ్మకు ఒక కుమార్తె ఉంది. ఆమె ప్రస్తుతం ఏడవ తరగతి చదువుతోంది. తల్లి ఈ స్థితిలో ఉండటాన్ని చూసి చిన్నారి తరచూ కన్నీళ్లు పెట్టుకుంటూ మానసికంగా కుంగిపోతోంది. చదువుపై కూడా ప్రభావం పడే ప్రమాదం ఉంది.ఈ కష్టకాలంలో దాతలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధులు ముందుకొచ్చి యాదమ్మ--మల్లయ్య కుటుంబానికి ఆర్థిక సాయం అందించాలని కుటుంబ సభ్యులు చేతులెత్తి వేడుకుం టున్నారు. మీ చిన్న సహాయం కూడా ఈ కుటుంబానికి కొత్త జీవితం ఇవ్వగలదని వారు ఆశిస్తున్నారు. దాతలు ఈ నెంబర్కు9010846765 ఫోన్ పే చేయగలరని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు

# ప్రజాసేవే లక్ష్యంగా ముందడుగు కాంగ్రెస్‌లో చేరిన డాక్టర్ సూరంజన్

**కరీంనగర్ జనవరి 23(ప్రభాత సూర్య):** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో నిరుపేదల వరంగా గుర్తింపు పొందిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ సూరంజన్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ చేరిక రాజకీయంగా, సామాజికంగా ప్రాధాన్యం సంతరించుకుంది. ఎన్నో సంవత్సరాలుగా పేదలకు ఉచితంగా వైద్యం అందిస్తూ, వందలాది కుటుంబాలకు ఆశగా నిలిచిన ఆయన ప్రజాసేవను మరింత విస్తృతంగా కొనసాగించాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాహిత సంక్షేమ పథకాలు, ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదల జీవితాల్లో వస్తున్న మార్పులు తనను ఆకట్టుకున్నాయని డాక్టర్ సూరంజన్ పేర్కొన్నారు. అలాగే హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందుతున్న సంక్షేమ ఫలితాలు పార్టీ వైపు ఆకర్షించాయని అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,"కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు నిజమైన న్యాయం జరుగుతోంది. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం, ఒడితల ప్రణవ్ చేపడుతున్న ప్రజాసేవా కార్యక్రమాలు నాకు ప్రేరణగా నిలిచాయి. ప్రణవ్ ఆధ్వర్యంలో జమ్మికుంట ప్రజలకు సేవ చేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను" అని తెలిపారు. ఇప్పటివరకు వైద్యుడిగా చేసిన సేవను ఇకపై ప్రజాప్రతినిధిగా మరింత బలంగా కొనసాగించడమే తన లక్ష్యమని డాక్టర్ సూరంజన్ స్పష్టం చేశారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో పేదల సమస్యల పరిష్కారం, మౌలిక వసతుల మెరుగుదలతో పాటు ఆరోగ్యం, పరిశు భ్రత, విద్య రంగాల్లో అంకితభావంతో పనిచేస్తానని హామీ ఇచ్చారు.సేవాభావంతో ముందుకు వచ్చిన డాక్టర్ సూరంజన్ కాంగ్రెస్ పార్టీలో చేరడం ద్వారా జమ్మికుంట ప్రజలకు మరింత బలమైన గొంతు లభిస్తుందని, ఇది ప్రజల్లో సానుకూల సందేశాన్ని ఇస్తుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.



# బాలికల గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

- జనవరి 25 వరకు దరఖాస్తుకు గడువు
- ఫిబ్రవరి 22న ప్రవేశపరీక్ష
- చౌటుప్పల్ గురుకుల బాలికల పాఠశాల,కళాశాల ప్రిన్సిపాల్ టి.విజిత

**చౌటుప్పల్.జనవరి23. ప్రభాత సూర్య :** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని బాలికల గురుకుల పాఠశాలల్లో ఐదవ తరగతిలలో ప్రవేశాలకు అర్హత గల విద్యార్థులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని చౌటుప్పల్ పట్టణ కేంద్రం బంగారుగడ్డ కాలనీలోని తెలంగాణ గురుకుల బాలికలపాఠశాల,కళాశాల ప్రిన్సిపాల్ టి.విజిత పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా శు క్రవారం 2026-27 విద్య సంవత్సరానికి తెలంగాణ జనరల్ గురుకులాల్లో ఐదవ తరగతిలో ఆంగ్ల మాధ్యమంలో విద్యను అభ్యసించేందుకు ఆసక్తి గల విద్యార్థులు ఆన్లైన్ లేదా మీసేవా ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరుతూ శుక్రవారం పత్రికకు ఇచ్చిన ప్రకటనలో కోరారు.ఈనెల 25 లోగా సంబంధిత ఆన్లైన్, లేదా మీసేవ కేంద్రాలలో హెచ్ టిటిపిఎస్://టీజీసి ఈటి.సిజిజి/జివొవి.ఇన్ వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చునని సూచించారు.దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు వచ్చేనెల ఫిబ్రవరి 22న ప్రవేశ పరీక్ష ఉంటుందని



తెలిపారు. అభ్యర్థులు అప్లై చేసుకొనుటకు విద్యార్థి ఫోటోతో పాటు కుల,ఆదాయ,ఆధార్ కార్డు,బర్త్ సర్టిఫికెట్,స్టడీ కండక్ట్ సర్టిఫికెట్లు కావాల్సి ఉంటుందని తెలిపారు.ప్రభుత్వ గురుకులల్లో విద్యార్థులను చదివించి వారిని మంచి విద్యావంతులుగా తీర్చిదిద్దటంలో తోడ్పాటు అందించాలని తల్లిదండ్రులను కోరారు.

### శేరిగూడెం గ్రామ రజక సంఘం ఆధ్వర్యంలో

# చాకలి ఐలమ్మ విగ్రహా ఏర్పాటుకు భూమి పూజ

**సంస్థాన్ నారాయణపురం, జనవరి 23(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల శేరిగూడెం గ్రామంలో తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించిన శేరిగూడెం గ్రామ రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పాలెం వీరేష్, రాచకొండ రాములు, కద్తాల కృష్ణ,కద్తాల భిక్షమయ్య,రాచకొండ గిరిబాబు,కద్తాల శంకరయ్య కద్తాల కిషన్, కద్తాల నర్సింహ, రాచకొండ వెంకటేష్, కద్తాల వెంకటేష్,కద్తాల రవికృష్ణ కద్తాల అశోక్,రాచకొండ వెంకటేష్,రాచకొండ మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# నేతాజీ యువజన సమాఖ్య కృషి అభినందనీయం

## 50 సంవత్సరాలు దాటిన సేవా కార్యక్రమాలు చేయడంలో ముందు.

## సంస్థాన్ నారాయణపురం తహసిల్దార్ పి.శ్రీనివాసరెడ్డి.





**సంస్థాన్ నారాయణపురం, జనవరి 23(ప్రభాత సూర్య):** సంస్థాన్ నారాయణపురం గ్రామంలో యువతను మేల్కొల్పాలని ఉద్దేశంతో నేతాజీ యువజన సమాఖ్య చేస్తున్న పనులు అభినందనీయమని తహసిల్దార్ పి.శ్రీనివాస్ రెడ్డి అభిప్రాయపడ్డారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో నేతాజీ యువజన సమాఖ్య ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలను రెండు రోజులు నిర్వహించారు. అందులో భాగంగా రెండవ రోజు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా శుక్రవారం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కబడ్డీ పోటీలలో విజయం సాధించిన వారికి బహుమతులు అందజేసే కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి,ఎస్సై జగన్ లు హాజరయ్యారు. కబడ్డీ పోటీల్లో మొదటి విజేతగా ఫ్రెండ్స్ యూత్ రెండో విజేతగా శాలివాహన సంఘం జట్లు నిలిచాయి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఏడు పదుల వయసు దాటిన ఒక యువజన సంఘాన్ని ఏర్పాటు చేసి నిరంతరం సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం గొప్ప విషయమని అభిప్రాయపడ్డారు. యువత మద్యం గంజాయి మత్తులో పడకుండా క్రీడలు నిర్వహించి వాటినుండి దూరంగా ఉంచేలా ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. యువత కూడా నేతాజీ యువజన సమాఖ్యను స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తులో ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించాలని వారు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో నేతాజీ యువజన సమాఖ్య ప్రధాన సలహాదారు మాజీ సర్పంచ్ దేశిడి నరేందర్ రెడ్డి, అధ్యక్షుడు రుద్ర రాములు,ప్రధాన కార్యదర్శి పబ్బు మాధవులు, కట్ల పద్మాచారి, స్థానిక సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, మాజీ ఎంపీపీ గుత్తా ఉమాదేవి,బచ్చనగోని గాలయ్య, ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి, రాపర్తి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.కొండ రాములు,కడ్తాల కృష్ణ,కడ్తాల భిక్షమయ్య,రాచకొండ గిరిబాబు,కడ్తాల శంకరయ్య కడ్తాల కిషన్, కడ్తాల నర్సింహ,రాచకొండ వెంకటేష్, కడ్తాల వెంకటేష్,కడ్తాల రవికృష్ణ కడ్తాల అశోక్,రాచకొండ వెంకటేష్,రాచకొండ మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## స్వాతంత్ర పోరాటంలో సాయుధ దళం స్థాపించి బ్రిటిష్ సైనికులను తరిమికొట్టిన ధైర్యశాలి సుభాష్ చంద్రబోస్

### భారతమాతను ఆంగ్లేయుల చేర నుండి విడిపించేందుకు జీవితాంతం పోరాడిన మహావీరుడు చంద్రబోస్

### బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు

**కూకట్ పల్లి, జనవరి 23 (ప్రభాత సూర్య) :** భారతమాతను ఆంగ్లేయుల చేర నుండి విడిపించేందుకు జీవితాంతం పోరాడిన మహావీరుడు సుభాష్ చంద్రబోస్ అని శేరిలింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు అన్నారు. సుభాష్ చంద్ర బోస్ జయంతి సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం అల్విన్ కాలనీ డివిజన్ లోని సుభాష్ చంద్ర బోస్ నగర్ వద్ద ఉన్న సుభాష్ చంద్ర బోస్ విగ్రనికి శేరిలింగంపల్లి నియోజకవర్గం బిఆర?స్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అనిల్ రెడ్డి, సంతోష్ రావు, రాములు గౌడ్, నాగభూషణం, రమేష్ రావు, శంకర్ గౌడ్, జగదీష్, ఖాజా, చంద్ర శేఖర్, వెంకటేష్, రాజు, అక్బర్, శ్రీనివాస్, ఆదర్శ్, రాముడు, బాబులల్, భాకర్, నవీన్, రామస్వామి, వెంకటయ్య, గణపతి, డివిజన్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, సభ్యులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## ఏపి విద్య, ఐటీ శాఖల మంత్రి లోకేష్ జన్మదిన సందర్బంగా శివాలయంలో ప్రత్యేక పూజలు

### కేకును కట్ చేసిన టిఎన్టియుసి రాష్ట్ర నాయకులు కొలను వేణుగోపాల రెడ్డి

**నల్లగొండ జనవరి 23 (ప్రభాత సూర్య);** ప్రజాసేవలో మీరు మరిన్ని విజయాలు సాధించాలని, ఆ పరమశివుని కృపాకటాక్షాలతో మీరు ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో, సంతోషంగా ఉండాలని కోరుతూ టిఎన్టియుసి రాష్ట్ర నాయకులు కొలను వేణుగోపాల రెడ్డి ఆధ్వర్యం లో శుక్రవారం మునుగోడు నియోజకవర్గం సంస్థాన నారాయణపురం మండలకేంద్రం లోని శివాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం కేక్ ను కట్ చేసారు. ఈ కార్యక్రమం లో నారాయణపురం మండల పార్టీ అధ్యక్షుడు అవ్వారీ సుబ్బారావు, గట్టుప్పల్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఎస్.కె పాషా మునుగోడు మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రాములు, బొల్లేపల్లి భగవంతు, జంగయ్య, అంజయ్య, చెన్నయ్య, పెంటుగల్ల, అంజయ్య,ఊకొండి సత్తయ్య, సైదులు, నియోజకవర్గం లోని తెలుగు దేశం పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాలుగు నెలలుగా విధులకు హాజరు కాని అంగన్వాడీ టీచర్..

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి23:**సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం రొయ్యపల్లి గ్రామంలో గ్రామ సర్పంచి అంతారం పోఛాగౌడ్ అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు.అంగన్వాడిలో పిల్లలులేక కాలిగా ఉన్న విషయం తెలుసుకొని అయ్యాను ప్రశ్నించగా గత నాలుగు నెలలుగా అంగన్వాడీ టీచర్ విధులకు హాజరుకావడం లేదని తెలిపారు.దీంతో కోపించి పోఛాగౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.పిల్లలకు ఇవ్వాల్సిన పౌష్టికాహారం ,గుడ్లు,పాలు ఎక్కడికక్కడ పడి ఉండడం చూసిన సర్పంచి తీవ్ర ఆవేదనకు గురయ్యారు.నెలల తరబడి విధులకు హాజరు కాని అంగన్వాడీ టీచర్ పై అధికారులకు పిర్యాదు చేయనున్నట్లు ఆయన తెలిపారు.అంగన్వాడీ కేంద్రం చెత్తకుండిలా మరడంవల్ల పిల్లలు అనారోగ్యాలపాలవుతారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.కావున ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి విదులపట్ల నిర్లక్ష్యం వహిస్తున్న అంగన్వాడీ టీచర్ పై తగు చర్య తీసుకోవాలని గ్రామ సర్పంచి అంతారం పోఛాగౌడ్ కోరారు.





## కూకట్ పల్లి రంగరాదాముని చెరువు వద్ద రోడ్డు భద్రత అవగాహన సదస్సు

### వాహనదారులకు పలు సూచనలు చేసిన సైబరాబాద్ సీపీ రమేష్ రెడ్డి



**కూకట్ పల్లి, జనవరి 23 (ప్రభాత సూర్య) :** కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలో గల రంగధామును చెరువు వద్ద కూకట్ పల్లి పోలీస్ ఇన్స్పెక్టర్ కెవి సుబ్బారావు, ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి సైబరాబాద్ పోలీస్ కమిషనర్ రమేష్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, మున్సిపల్ ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రమాదాలు, భద్రత గురించి క్లుప్తంగా తెలియజేశారు. కాలం విలువైనది ప్రాణం బహు విలువైనది వాటి గురించి వివరించారు. ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ చేస్తున్న సమయంలో ముఖ్యంగా హెల్మెట్లు, సీట్ బెల్టులు, రాంగ్ రూట్లో వెళ్లకుండా వేగాన్ని నిరోధించి నెమ్మదిగా వెళ్లండి ప్రాణాలు రక్షించుకోండి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి ఎస్సైలు రామకృష్ణ, చంద్రశేఖర్, దీక్షిత, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గాదె శివ పాల్గొన్నారు. అనంతరం రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి కమిషనర్ రమేష్ రెడ్డి కి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు శ్రీధర్ రావు, సూర్యనారాయణ, జి ప్రసాద్, రమేష్, కెవి రావు, సాయి, సతీష్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.




## ట్రస్మా జిల్లా నూతన కార్యవర్గం: అధ్యక్షులు గాదే రవీందర్ రెడ్డి

**నల్లగొండ ప్రభాత సూర్య:** నల్గొండ పట్టణం లోని స్థానిక చిన్న వెంకట్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో ట్రస్మా నల్గొండ జిల్లా సర్వసభ్య సమావేశం నిర్వహించు కోవడం జరిగింది ట్రస్మా జిల్లా ఎన్నికలు నిర్వహించుకోవడం జరిగింది . సభ్యులందరి మద్దతుతో జిల్లా అధ్యక్షులు గా గాదె రవీందర్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి.అలుగుబెల్లి శ్యామ్ సుందర్ రెడ్డి, మరియు కోశాధికారి గా జూలూరి శ్రీనయ్య ను ఏక గ్రీవం గా ఎన్నుకోవడం జరిగింది అదే విధంగా జిల్లా నూతన కార్యవర్గాన్ని కూడా ప్రకటించుకోవడం జరిగింది. సర్వసభ్య సమావేశం మరియు జిల్లా నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిదు లు మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి , గుమ్మల మోహన్ రెడ్డి ట్రస్మా సంఘం రాష్ట్ర అధ్యక్షులు సాధుల మధుసూదన్ రెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యల సమస్య ల పరిష్కారానికి ట్రస్మా కీలక పాత్ర పోషించిందని ప్రభుత్వం కు ఉపాధ్యాయులకు సంఘం వంతెనల పని చేస్తుందని యాజమాన్యాల హక్కుల సాధన కోసం ట్రస్మా సంఘం చేపడుతున్న కార్యక్రమాలు ప్రశంసనీయం అని అన్నారు అలాగే మధుసూదన్ మాట్లాడుతూ నేప విద్యారంగాన్ని మరింత సమగ్రం గాను పిల్లల లో సృజనాత్మక విమర్శనాత్మక ఆలోచన ,వృత్తి నైపుణ్యము వంటి సామర్థ్యాలను పెంచడం పై దృష్టి పెట్టిందని మంచి విద్య ఇచ్చే ప్రైవేట్ పాఠశాలలకు మంచి అవకాశం అని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర నాయకులు కొలనుపాక రవి కుమార్,రామకవచం నాగరాజు , ట్రస్మా సంగ మాజీ అధ్యక్షులు ముక్కామల రామ్ మోహన్.వంగాల నిరంజన్ రెడ్డి , శ్యామ్ సుందర్ రెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి ,రాములు,అమరేందర్ రెడ్డి , నిమ్మరి రమేష్ రెడ్డి ,నాగేందర్ ,ఫయాజ్, గణేష్ , పాల్గొన్నారు.

## నల్గొండలో మెన్స్ ట్రెంజ్ సెలూన్ షాప్ ప్రారంభం - మున్సిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి




**నల్గొండ ప్రభాత సూర్య:** నల్గొండ పట్టణం హైదరాబాదు రోడ్డు యూనియన్ బ్యాంక్ ఎదురుగా శుక్రవారం ట్రెంజ్ సెలూన్ షాపును నల్గొండ మున్సిపల్ మాజీ చైర్మన్ బురి శ్రీనివాస్ రెడ్డి, నిర్వాహకులు రయాన్ ప్రారంభించి మాట్లాడారు. నల్గొండలో నూతనంగా ఏర్పాటుచేసిన మెన్స్ ట్రెంజ్ సెలూన్ షాప్ లో మొట్టమొదటిసారిగా ఏఐ సాంకేతిక పరిజ్ఞానంతో ప్రారంభం ప్రస్తుత జీవనశైలి మార్పులో భాగంగా రకరకాల ప్యాషన్లతో, ఆకట్టుకునేలా హెయిర్ కటింగ్, గడ్డం, పేస్ వాష్, హెయిర్ కలర్స్, సహజమైన రసాయనలతో శుభకార్యాలకు అన్ని రకాల కటింగ్, గడ్డాలు, చేయబడునని ఇతర షాపుల కంటే పూర్తిగా సరసమైన ధరలకులు చేయబడునని మాట్లాడారు పట్టణ, గ్రామ, ప్రజలు, కస్టమర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో నజీర్, ఆసీస్, షయాబాజ్, వహీద్, లతీఫ్, సమీర్ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు

## క్రీడాకారులకు జెర్సీలు అందజేసినస్పోర్ట్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు, టిఆర్కేఎస్ మండల అధ్యక్షులు సిలివేరు సైదులు



**సంస్థాన్ నారాయణపురం, జనవరి 23(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో నేతాజీ యువజన సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ పోటీలలో టి ఆర్ కె ఎస్ ఫ్రెండ్స్ యూత్ తరపున పోటీ చేసిన క్రీడాకారులకు జెర్సీలను (టీషర్టులను) క్రీడాకారులకు స్పోర్ట్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు, టి ఆర్ కే ఎస్ మండల అధ్యక్షులు సిలివేరు సైదులు గ్రామ ఉపసర్పంచ్ పల్లె మల్లారెడ్డి తో కలిసి క్రీడాకారులకు అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా సిలువేరు సైదులు మాట్లాడుతూ యువత చెడు మార్గం నడవకుండా క్రీడల వైపు మల్లాలని మంచి శరీర దారుణ్యాన్ని సంపాదించాలని మానసిక ఒత్తిడిని తొలగించడానికి క్రీడలు చేస్తాయని క్రీడలు కులమత బేధాలు లేకుండా అందర్నీ ఒకటి చేస్తాయని క్రీడలు స్ఫూర్తినిస్తాయని ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ బల్గూరి శివ,సికిల మెట్ల ప్రభాకర్,బద్దుల మురళి గొల్లూరి సత్యనారాయణ, యశ్వంత్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతి ఘన నివాళులు అర్పించిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి, లింగస్వామి

### మాజీ ఎంపీపీ గుత్త ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి



**సంస్థాన్ నారాయణపురం, జనవరి 23(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు సందర్భంగా నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి. మాజీ ఎంపీపీ గుత్త ఉమా ప్రేమ్చందర్ రెడ్డి సందర్భంగా వారు మాట్లాడుతూ జననమే తప్ప మరణం తెలియని వీరుడు దేశ స్వాతంత్రం ఉద్యమంలో అత్యంత కీలక పాత్ర పోషించి నాకు రక్తాన్ని ఇవ్వండి మీకు స్వాతంత్ర్యాన్ని ఇస్తాను అనే నినాదాన్ని దేశం నలుమూలల వినిపించి స్వాతంత్ర ఉద్యమానికి వేలాది మంది సైనికులని ఏర్పాటు చేసి భారతవనీలో దేశభక్తిని రగిలించి ఆజాద్ హిందూ ఫజిజ్ దళాన్ని స్థాపించి ఆంగ్లేయులు గుండెల్లో వణుకు పుట్టించిన భారతమాత ముద్దుబిడ్డ నేతాజీ సుభాష్ దేశానికి చేసినా సేవలను ఎన్నటికీ మరువలేనివని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొంరెడ్డి నరసింహ, ఉపసర్పంచ్ పల్లె మల్లారెడ్డి, వార్డు మెంబర్ పందుల యాదగిరి, గునిగంటి రాజు గౌడ్, కొండ నవీన్ గౌడ్, బద్దుల మురళి, హర్షద్, సాధక్ ఖురేషి తదితరులు పాల్గొన్నారు.

# ఏపి విద్య, ఐటీ శాఖల మంత్రి లోకేష్ జన్మదిన సందర్భంగా శివాలయంలో ప్రత్యేక పూజలు

### కేకును కట్ చేసిన టిఎన్టియుసి రాష్ట్ర నాయకులు కొలను వేణుగోపాల రెడ్డి



**నల్లగొండ జనవరి 23 (ప్రభాత సూర్య):** ప్రజాసేవలో మీరు మరిన్ని విజయాలు సాధించాలని, ఆ పరమశివుని కృపాకటాక్షాలతో మీరు ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో, సంతోషంగా ఉండాలని కోరుతూ టిఎన్టియుసి రాష్ట్ర నాయకులు కొలను వేణుగోపాల రెడ్డి ఆద్వర్యం లో శుక్రవారం మునుగోడు నియోజకవర్గం సంస్థాన నారాయణపురం మండలకేంద్రం లోని శివాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేక్ ను కట్ చేసారు. ఈ కార్యక్రమం లో నారాయణపురం మండల పార్టీ అధ్యక్షుడు అవ్వారీ సుబ్బారావు, గట్టుప్పల్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఎస్.కె పాషా మునుగోడు మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రాములు, బొల్లేపల్లి భగవంతు, జంగయ్య, అంజయ్య, చెన్నయ్య, పెంటుగల్ల, అంజయ్య,ఊకొండి సత్తయ్య, సైదులు, నియోజకవర్గం లోని తెలుగు దేశం పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బచ్పన్ పాఠశాలలో వసంత పంచమి వేడుకలు




**చౌటుప్పల్.జనవరి 23. ప్రభాత సూర్య :** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని బచ్పన్ పాఠశాలల్లో శుక్రవారం వసంత పంచమి సందర్భంగా కరస్పాండెంట్ సామ యాదిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు ఎడ్ల హిమబిందు రెడ్డి ఆధ్వర్యంలో పాఠశాలలో సరస్వతి దేవికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. విద్యలకు దేవత అయిన వాగ్దేవిని పూజిస్తూ,చిన్న పెద్ద తేడా లేకుండా పుస్తకాలు,పెన్నులను అమ్మవారి వద్ద ఉంచి పూజించారు.నృత్య, సాహిత్య,విద్యలకు మూలమైన సరస్వతి దేవిని విద్యార్థులు స్తుతించారు.సరస్వతి దేవి సన్నిధానంలో విద్యార్థుల చేత అక్షరాభ్యాసం చేయించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు ఎడ్ల హిమబిందు రెడ్డి మాట్లాడుతూ... సరస్వతీ దేవిని ప్రసన్నం చేసుకోవడం ద్వారా విద్యార్థులు చదువులో మంచి విజయాలు సాధిస్తారని,సృజనాత్మకత పెరుగుతుందని తెలిపారు. ఈవేడుకల్లో పాఠశాల ఉపాధ్యాయులు, చిన్నారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గోపాలనగర్‌లో హైడ్రా విస్తృత చర్యలు

### గత పది సంవత్సరాల బిఆర్ఎస్ నాయకుల కబ్జాల నుంచి గోపాల్ నగర్ కు విముక్తి

### కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ కి ప్రత్యేకమైన ధన్యవాదాలు


### పార్కు స్థలాలు కబ్జాల నుంచి విముక్తి... కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకుడు గాదే శివ




**కూకట్ పల్లి, జనవరి 23 (ప్రభాత సూర్య) :** కూకట్ పల్లి నియోజకవర్గంలోని గోపాలనగర్ ప్రాంతంలో శుక్రవారం ఉదయం నుంచి హైడ్రా బృందం విస్తృతంగా చర్యలు చేపట్టింది. 10 సంవత్సరాలుగా కబ్జాలకు గురైన విలువైన ప్రభుత్వ పార్కు స్థలాలను గుర్తించి, వాటిని కబ్జాల నుంచి విముక్తి చేసే కార్యక్రమాన్ని హైడ్రా అధికారులు విజయవంతంగా నిర్వహించారు. టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కుకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్?చార్జ్ బండి రమేష్ సుమారు పదిహేను రోజుల క్రితం గోపాలనగర్‌లో పర్యటించి, కాలనీలోని సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పార్కులపై జరుగుతున్న అక్రమ కబ్జాలను గుర్తించి, ఆ విషయాన్ని హైడ్రా కమిషనర్ రంగనాథ్ కి తెలియజేసి, తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కృషికి ఫలితంగా హైడ్రా అధికారులు రంగంలోకి దిగి, కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను కబ్జాల నుంచి విముక్తం చేశారు. గత పదేళ్లుగా అక్రమంగా ఆక్రమించబడిన ఈ భూములను ప్రజా వినియోగానికి కాపాడాలనే లక్ష్యంతో ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. భవిష్యత్తులో ఈ స్థలాలను పార్కులు, ప్రజలకు అవసరమైన సదుపాయాల కోసం వినియోగించనున్నట్లు పేర్కొన్నారు. ఈ విజయవంతమైన చర్యలకు సంబంధించి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ బండి రమేష్ కి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, అలాగే హైడ్రా కమిషనర్ రంగనాథ్ కి స్థానిక కాంగ్రెస్ నాయకుల ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అలాగే ఈ కార్యక్రమం విజయవంతంగా సాగేందుకు సహకరించిన అడ్వకేట్ సంఘ సంస్కర్త రాధాకృష్ణ కి, లోకల్ నాయకులు ఆర్కే, సుధీర్, శివరాం, అజయ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు డివిజన్ ప్రెసిడెంట్ తమ్మినేని ప్రవీణ్, కిలారి బాబు, మధు, సాంబశివరావు, శ్రీనివాస్ రావు, యకనారాయణ, భాను, చైతన్య, జాలిపత్తి శ్రీకాంత్, స్థానిక ప్రజలు తదితరులు, కార్యకర్తలకు పేరు పేరున ధన్యవాదాలు తెలియజేశారు. గోపాలనగర్?లో నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రజల్లో హర్షాతిరేకాలను వ్యక్తం చేస్తూ, ప్రభుత్వ భూముల రక్షణ దిశగా కీలకమైన అడుగుగా నిలిచిందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# ఘనంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవ వేడుకలు...

### స్వామి వారి కళ్యాణ వేడుకలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పొరేటర్ కొలుకుల జగన్





**కుత్బుల్లాపూర్ జనవరి 23 (ప్రభాత సూర్య) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం,జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని గల కొండపై వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు రెండవ రోజు వసంత పంచమిని పురస్కరించుకుని వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రజలతో పాటు నగరంలోని పలు ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ హాజరై ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన స్వామివారి కల్యాణ మహోత్సవంలో కార్పొరేటర్ కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం కార్పొరేటర్ కొలుకుల జగన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తాము కుటుంబ సభ్యులతో కళ్యాణ మహోత్సవానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జగద్గిరిగుట్ట శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కోసం తాను మరింత కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కేవలం డివిజన్ ప్రజలే కాకుండా ప్రతి సంవత్సరం నగరంలోని వివిధ ప్రాంతాల నుండి వెంకటేశ్వర స్వామి దర్శనం కోసం వేలాది మంది భక్తులు తరలివస్తున్నారని తెలిపారు. ఈవో కృష్ణమాచార్యులు మాట్లాడుతూ వసంత పంచమి సందర్భంగా ఉదయము అభిషేకము, హవనము, ధ్వజారోహణము, మధ్యాహ్నం శ్రీవారి కల్యాణోత్సవం కార్యక్రమాలను నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర?స్ నాయకులు కొలుకుల జైహింద్, ఆలయ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశ్రామిక అభివృద్ధి కి భూసేకరణను ప్రక్రియను వేగవంతం చేయాలి

### చెల్లించిన పరిహారం వివరాలపై పూర్తి నివేదిక ఇవ్వాలి : జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య.



జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి భూసేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆదేశించారు. పెండింగ్?లో ఉన్న భూసేకరణ ప్రక్రియలను ఎలాంటి ఆలస్యం లేకుండా పూర్తి చేయాలని, అలాగే భూములు ఇచ్చిన రైతులకు పరిహార అవార్డులు సకాలంలో చెల్లించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.శుక్రవారం కలెక్టరేట్?లోని తన చాంబర్?లో టీజీఐఐసీ ఈడీ వీరారెడ్డి తో కలిసి టీజీఐఐసీ భూసేకరణపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పారిశ్రామిక అభివృద్ధి కోసం జిల్లాలో చేపట్టిన భూసేకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలన్నారు. ఇప్పటివరకు భూసేకరణ పూర్తైన భూముల రికార్డు మ్యాపులను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే భూములు ఇచ్చిన రైతులకు ఇప్పటివరకు చెల్లించిన పరిహారం వివరాలు, ఇంకా చెల్లించాల్సిన పెండింగ్ మొత్తాల వివరాలను సమగ్రంగా నివేదిక రూపంలో సమర్పించాలని సూచించారు. గతంలో కేటాయించిన నిధుల వినియోగంపై కూడా పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని తెలిపారు.ఈ సమీక్ష సమావేశంలో టీజీఐఐసీ జోనల్ మేనేజర్ రతన్ రాథోడ్, నిమ్స్ ప్రత్యేక అధికారిణి విశాలాక్షి, సంగారెడ్డి ఆర్డీవో రాజేష్?తో పాటు సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతీ ఓటరు ఓటు హక్కును వినియోదించుకోవాలి....

### జోనల్ కమిషనర్ హేమంత్ బోర్కడే..






**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** అంతర్జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ హేమంత్ బోర్కడే ఆధ్వర్యంలో కార్యాలయంలో ఓటర్ ప్రతిజ్ఞ కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ వి. ప్రశాంతి, ఎ సి పి వెంకట రమణ వివిధ విభాగాలకి చెందిన అధికారులు పాల్గొన్నారు........ మియాపూర్ సర్కిల్ లో డిప్యూటీ కమిషనర్ శశి రేఖ అద్వర్యంలో బి ఎల్ ఓ సూపర్ వైజర్స్ సిబ్బంది తో పాటు కలసి ఓటు హక్కు ను వినియోగించాలని తెలిపారు. సర్కిల్ ఆఫీస్ లో వున్నా స్టాఫ్ అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనీ ప్రతిజ్ఞ చేశారు.. జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలలో భాగంగా మాదాపూర్ సర్కిల్ -50, జి హెచ్ ఎం సి డిప్యూటీ కమిషనర్ బాలకృష్ణ, అధికారులు, సిబ్బందితో కలిసి ఓటర్ల ప్రతిజ్ఞ నిర్వహణ ఓటర్లు ప్రతిజ్ఞ కార్యక్రమంలో పాలోన్నారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ హేమంత్ బోర్కడే మాట్లాడుతూ... పద్దెనిమిది సంవత్సరాలు నిండిన యువతి యువకులు ప్రతీ ఒక్కరూ ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలి తప్పని సరిగ్గా ఓటు హక్కు ను వినియోగించాలని ఆయన తెలిపారు.



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ..

### అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం, పాఠశాల క్రీడల్లో పాల్గొన్న సర్పంచ్ ఎలికట్టి భరత్

**వేములపల్లి ప్రభాత సూర్య న్యూస్ జనవరి 23:** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే మహిళలకు సొంతింటి కల నెరవేరుతుందని లక్ష్మీదేవిగూడెం గ్రామ సర్పంచ్ ఎలికట్టి భరత్ అన్నారు. శుక్రవారం వేములపల్లి మండలంలోని లక్ష్మీదేవిగూడెం, ఎరుకలగుట్ట గ్రామంలో లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఆయన భూమి పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎలికట్టి భరత్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం పేదలు, మహిళల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధితో పాటు ప్రతి అర్హులైన కుటుంబానికి సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా పేద కుటుంబాలకు భద్రత, ఆత్మగౌరవం పెరుగుతుందని పేర్కొన్నారు.అనంతరం గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన సర్పంచ్ ఎలికట్టి భరత్ చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించి విద్య ప్రాముఖ్యతను వివరించారు. చిన్నతనం నుంచే చదువుపై ఆసక్తి పెంచడం ద్వారా ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు.అదేవిధంగా గ్రామంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో నిర్వహించిన క్రీడా కార్యక్రమాల్లో సర్పంచ్ ఎలికట్టి భరత్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యతో పాటు క్రీడలు కూడా విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి ఎంతగానో దోహదపడతాయని ఆయన అన్నారు. క్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను ఆయన అభినందించి, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమాల్లో ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, నాయకులు, ఉపాధ్యాయులు, అంగన్వాడి సిబ్బంది, పార్టీ కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు.

## సంగారెడ్డి కలెక్టరేట్‌ను సందర్శించిన శ్రీలంక ప్రతినిధుల బృందం



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 23:** రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, స్థానిక పరిపాలన విధానాలపై అధ్యయనం చేసేందుకు శ్రీలంకలోని సిలోన్ వర్కర్ కాంగ్రెస్?కు చెందిన సభ్యులు, సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్?ను సందర్శించారు. భారత ప్రభుత్వ పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జాతీయ గ్రామీణాభివృద్ధి సంస్థ ( ఎన్ ఐ ఆర్ డి పి ఆర్) నిర్వహిస్తున్న 10 రోజుల అంతర్జాతీయ శిక్షణా కార్యక్రమంలో భాగంగా ఈ పర్యటన జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య శ్రీలంక ప్రతినిధుల బృందాన్ని మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో నువారా ఎలియా డిప్యూటీ మేయర్?తో పాటు శ్రీలంకకు చెందిన 20 మంది ఎన్నికైన ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.స్థానిక పరిపాలనలో సంస్థాగత సామర్థ్యాల బలోపేతం, ఉత్తమ పాలన విధానాలపై అవగాహన కల్పించడం, అలాగే భారత్--శ్రీలంక దేశాల మధ్య పరస్పర అనుభవాల మార్పిడి ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.అధ్యయన కార్యక్రమంలో భాగంగా అంతకు ముందు శ్రీలంక ప్రతినిధులు సంగారెడ్డి జిల్లాలోని ఫల పరిశోధనా కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ ఆధునిక వ్యవసాయ పరిశోధనలు, సాగు పద్ధతులు, రైతుల ఆదాయం పెంపు కోసం చేపడుతున్న చర్యలపై ఫల పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు . అనంతరం జిల్లా కలెక్టర్?తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్థానిక పరిపాలన వ్యవస్థ ప్రజల జీవితాల్లో నేరుగా మార్పు తీసుకువచ్చే శక్తివంతమైన సాధనమని అన్నారు. మహిళా సాధికారత, వ్యవసాయ అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ అంశాలను సమన్వయంగా అమలు చేసినప్పుడే స్థిరమైన అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు.గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ వ్యవస్థలో వికేంద్రీకృత ప్రణాళికల అమలు, సామాజిక సేవల సమర్థవంతమైన పంపిణీలో ప్రజాప్రతినిధుల పాత్ర ఎంతో కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు రెండు దేశాల మధ్య పరస్పర అవగాహనను పెంపొందించి, మంచి పాలనకు దోహదపడతాయని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీలంక ప్రతినిధుల బృందంతో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా వసంత పంచమి వేడుకలు



**మునుగోడు జనవరి 23(ప్రభాత సూర్య):** వసంత పంచమి పర్వదినం సందర్భంగా మండలం మునుగోడు గ్రామం రామకృష్ణాపురం అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం వసంత పంచమి వేడుకలను బండారు అనిత ఆధ్వర్యంలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ బీసం గంగరాజు అంగన్వాడి బీసం జగదీష్, మెట్టు శంకర్,ఈర్ల శ్రీను, బండారు శ్రీనివాస్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసంతో లక్ష్యాన్ని సాధించి ఉన్నత శిఖరాలకు చేరాలి: జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

### పట్టుదలతో చదివి భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలి .. టి.జి.ఐ.ఐ.సి చైర్పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి






**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 23:** ప్రభుత్వ గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. చదువుతోపాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని అలవర్చుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు.సంగారెడ్డి పట్టణంలోని మహాత్మ జ్యోతిబా పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలనే ఉద్దేశంతో రూ.22 లక్షల వ్యయంతో నిర్మించిన మూడు అదనపు తరగతి గదులను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, టి.జి.ఐ.ఐ.సి చైర్పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. అదేవిధంగా రూ.24 లక్షలతో నిర్మించనున్న డైనింగ్ హాల్?కు శంకుస్థాపన చేశారు.పాఠశాల భవనానికి రూ.14.5 లక్షల వ్యయంతో ప్రత్యేక మరమ్మత్తులు చేసినట్లు ఈ సందర్భంగా తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నాణ్యమైన విద్య, మెరుగైన మౌలిక వసతులతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం ఉంటే ఏ లక్ష్యమైనా సాధించవచ్చన్నారు. కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరి కుటుంబానికి, సమాజానికి గర్వకారణంగా నిలవాలని సూచించారు. విద్యార్థులు తమలోని ప్రతిభను గుర్తించి ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనిఅన్నారు.

చాలామంది విద్యార్థులకు సబ్జెక్టులపై అవగాహన ఉన్నప్పటికీ, ఆత్మవిశ్వాసంతోవ్యక్తపరచలేకపోతున్నారని పేర్కొన్నారు. కాన్ఫిడెన్స్?తో చదవడం ఎంతో అవసరమన్నారు. విద్యతో పాటు సామాజిక, నైతిక విలువలను కూడా విద్యార్థులకు నేర్పాలని ఉపాధ్యాయులకు సూచించారు. అదేవిధంగా విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికిఉపాధ్యాయులు నిరంతరం చేయూతనివ్వాలని సూచించారు.అదనపు తరగతి గదుల నిర్మాణాన్ని మూడు నెలల్లోపు పూర్తి చేసినట్లు, అలాగే డైనింగ్ హాల్ నిర్మాణాన్ని ఒకటి, రెండు నెలల లోపు పూర్తి చేసి అందించాలని పంచాయతీరాజ్ డీఈ దీపక్?ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా టి.జి.ఐ.ఐ.సి చైర్పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల కోసం ముఖ్యమంత్రి ఏది అడిగినా కాదనకుండా అవసరమైన అన్ని సదుపాయాలు కల్పిస్తున్నారని తెలిపారు. గురుకులాల్లో నాణ్యమైన విద్యతో పాటుఅవసరమైన అన్ని మౌలిక వసతులు అందిస్తున్నామని చెప్పారు.విద్యతోనే సామాజిక మార్పు సాధ్యమవుతుందన్నారు. విద్యార్థులు పెద్ద కలలు కనాలని, వాటిని సాధించేందుకు పట్టుదలతో చదివి భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని సూచించారు. విద్యార్థుల్లో ఆరోగ్యకరమైన పోటీ భావన ఉండాలని అన్నారు. పదవ తరగతికి మాత్రమే కాకుండా అన్ని తరగతులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, ప్రతి తరగతిలో పది మంది విద్యార్థులతో గ్రూపులు ఏర్పాటు చేసి సబ్జెక్టులపై గ్రూప్ డిస్కషన్ నిర్వహించేలా ఉపాధ్యాయులు చొరవ చూపాలని సూచించారు.ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను పూర్తిగా సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. అన్ని రంగాల్లో ఈ పాఠశాల నంబర్ వన్ స్థానంలో నిలవాలని ఆమె కోరారు.ఈ సందర్భంగా పాఠశాల సైన్స్ ల్యాబ్?కు అవసరమైన పరికరాల కొనుగోలుకు నిధులు మంజూరు చేయాలని పాఠశాల ప్రిన్సిపల్ ధనరాజ్ కోరారు. ఇందుకు లక్ష రూపాయలకు పైగా ఖర్చు అవుతుందని తెలియజేయగా, వాసవి మా ఇల్లు ఎన్జీవో ఆర్గనైజేషన్ తరపున అధ్యక్షుడు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోపాజీ అనంత కిషన్ సైన్స్ ల్యాబ్?కు అవసరమైన పరికరాల కొనుగోలుకు కావాల్సిన మొత్తం నిధులను అందజేస్తామని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్ర నాయక్, ఆర్?సీఓ రాజేశం, పాఠశాల ప్రిన్సిపల్ ధనరాజ్, పంచాయతీరాజ్ డీఈ దీపక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా బేటి బచావో--బేటి పడావో ఎంపార్మెంట్ కిట్ల పంపిణీ





**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 23:** జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు జిల్లా మహిళా సాధికారిత కేంద్రం ఆధ్వర్యంలో బేటి బచావో--బేటి పడావో కార్యక్రమంలో భాగంగా స్వధార్ హోమ్, శక్తి సదన్?లో ఆశ్రయం పొందుతున్న మహిళలు, యువతులకు 20 వస్తువులతో కూడిన ఎంపార్మెంట్ కిట్లను జిల్లా కలెక్టర్ పి. ప్రవీణ్య పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, బాలికలు మరియు మహిళలు విద్య, ఉద్యోగం, క్రీడలు, వ్యాపారం తదితర అన్ని రంగాలలో ముందంజలో నిలుస్తున్నారని తెలిపారు. మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతూ తమ హక్కులను తెలుసుకొని, స్వావలంబన సాధించాలన్నారు. అలాగే స్వధార్ హోమ్, శక్తి సదన్‌లలో ఆశ్రయం పొందుతున్న మహిళల కు, యువతులకు ఈ ఎంపార్మెంట్ కిట్లు ఉపయోగ పడతాయని తెలిపారు. మహిళలు యువతులు స్వతంత్రంగా జీవించే సామర్థ్యాన్నిపెంపొందించుకోవాలని, సమాజంలో గౌరవప్రదమైన స్థానం సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె. లలిత కుమారి, జిల్లా సమన్వయకర్త పల్లవి, డీసీపీఓ రత్నం, సఖి సి ఏ కల్పన, శక్తి సదన్ ఇన్‌చార్జి సుజాత, అధికారులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

### మలక్పేట్ అండ్ కార్వాన్ పాఠశాల ప్రిన్సిపాల్ టి. శ్వేత



**చౌటుప్పల్.జనవరి 23. ప్రభాత సూర్య :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సాంఘిక, గిరిజన,వెనుకబడిన తరగతుల బీసీ జనరల్ గురుకుల విద్యాలయలో 2026-27 విద్యా సంవత్సరానికి ప్రవేశాల ప్రక్రియ దరఖాస్తు తేదీ జనవరి 25 న ముగు స్తుందని, ఈ నేపథ్యంలో శుక్రవారం మలక్ పేట్ అండ్ కార్వాన్ పాఠశాల ప్రిన్సిపాల్ టి. శ్వేత గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలని దేశముఖి, బాటసింగారం గ్రామాలలో ఉపాధ్యాయ సిబ్బందితో కలిసి ప్రజలకు తెలియజేసారు. ఈ సందర్భంగా ఆమె తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ జిల్లా ప్రాంతీయ సమన్వయ అధికారి యం.గౌతమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామీణ, పట్టణ పరిసర ప్రాంతాలలో విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక సువర్ణ అవకాశం కల్పించిందన్నారు.5వ తరగతిలో ప్రవేశంతో పాటు, 6 నుండి 9వ తరగతుల్లో మిగిలి ఉన్న ఖాళీల భర్తీకి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. కేవలం చదువు మాత్రమే కాకుండా విద్యార్థుల్లోని నైపుణ్యతను పెంపొందిం చేందుకు, ఇక్కడ ప్రత్యేక శిక్షణ ఇస్తారని తెలిపారు .కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఇంగ్లీష్ మీడియం బోధన, ఉచిత వసతి, పౌష్టికాహారం అందించడం ఈ సంస్థల ప్రత్యేకత అని పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఇదొక గొప్ప సువర్ణ అవకాశం. దరఖాస్తుకు చివరి తేదీ జనవరి 25 న ఉంటుందని,ఫిబ్రవరి 22న కేటాయించిన పరీక్ష కేంద్రాలలో అభ్యర్థులకు పరీక్ష ఉంటుందని ఆమె తెలిపారు. గురుకుల దరఖాస్తులు ప్రభుత్వ వెబ్ సైట్ అధికారిక https://tgcet.cgg.gov.in పోర్టల్‌లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఒక ఫోన్ నంబర్ పై ఒకే దరఖాస్తుకు మాత్రమే అనుమతి ఉంటుందన్నా రు. కావున వివరాలు నమోదు చేసేటప్పుడు జాగ్రత్త వహించాలన్నారు.గడువు సమీపిస్తున్న తరుణంలో వెబ్ సైట్ పై ఒత్తిడి పెరిగే అవకాశం ఉంది కాబట్టి చివరి నిమిషం వరకు వేచి చూడకుండా అర్హులైన విద్యార్థుల తల్లిదండ్రులు వెంటనే ఆన్లైన్ కేంద్రాలను సంప్రదించి దరఖాస్తు చేసుకోవచ్చని ఆమె తెలిపారు.



## శివన్నగూడ గ్రామంలో షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

**మర్రిగూడ జనవరి 23 ప్రభాతసూర్య:** నల్గొండ జిల్లా మర్రిగూడ మండలం శివన్నగూడ గ్రామానికి చెందిన ఐతరాజు మారయ్య నివాసంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం జరిగింది. ఫ్రిడ్జ్?లో షార్ట్ సర్క్యూట్ ఏర్పడటంతో మంటలు ఒక్కసారిగా వ్యాపించి ఇల్లు పూర్తిగా దగ్ధమైంది.అగ్నిప్రమాదం జరిగిన సమయంలో ఇంట్లో ఎవరూ లేనందున ప్రాణనష్టం తప్పింది. ఘటనపై గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ప్రమాదంలో ఇంట్లో ఉన్న బట్టలు, గృహోపకరణాలు సామాగ్రి కాలిపోయి ఆస్తి నష్టం జరిగినట్లు గ్రామస్తులు తెలిపారు. అనాధ అయిన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరారు

## సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ చిలకరాజు చందన రాజు

**సంస్థాన్ నారాయణపురం జనవరి 23(ప్రభాత సూర్య):** సర్వేల్ సెక్టార్ ప్రాజెక్టు రామన్నపేట ఆధ్వర్యంలో సర్వేల్ గ్రామంలో అంగన్వాడి కేంద్రం 1,2,3 , ఎర్రగుంట, మర్రిగూడెం నందు వసంత పంచమి సందర్భంగా పూర్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గ్రామ సర్పంచ్ చిలకరాజు చందన రాజు 50 పలకలు సొంత ఖర్చులతో అందజేశారు. అదేవిధంగా గ్రామ సర్పంచ్ పిల్లల చేత అక్షరాభ్యాసం చెపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు బోయ చందు, సిలివేరు సువర్ణ గాలయ్య , వీరమల్ల నర్సింహా, రమాదేవి నరసింహా, కార్యదర్శి చంద్రశేఖర్, అంగన్వాడి టీచర్లు ఈ.దేవిక,కే. సత్తమ్మ, కే.శైలజ, వి.శోభ, ఈ. భాగ్యలక్ష్మి, ఏఎన?ం ముత్యాలు, అండాలు, ఆశ వర్కర్లు , సుగుణమ్మ సరిత కవిత, మాజీ సర్పంచ్ మానుపాటి సతీష్ కుమార్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

## జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 23:** జిల్లాలోని సంగారెడ్డి, సదాశివపేట, కోహిర్, జహీరాబాద్, నారాయణఖేడ్, అందోలు,జోగిపేట, ఇస్నాపూర్, ఇంద్రేశం, జిన్నారం, గడ్డపోతారం, గుమ్మడిదల మున్సిపాలిటీల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, సజావుగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు.మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ త్వరలో విడుదల కానున్న నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణీ కుముదిని శుక్రవారం సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎన్నికల నిర్వహణ సన్నద్ధతపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు జిల్లాలో అన్ని విధాలుగా సన్నద్ధంగా ఉన్నామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు.జిల్లాలోని 11 మున్సిపాలిటీల పరిధిలో మొత్తం 541 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వివరాలను ఇప్పటికే టీ--పోల్‌లో నమోదు చేయడం జరిగిందని, వచ్చిన అభ్యంతరాలను నిశితంగా పరిశీలించి పరిష్కరించినట్లు చెప్పారు.ఎన్నికల నిర్వహణకు అవసరమై న సిబ్బందిని నియమిస్తూ వారికి శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. బ్యాలెట్ బాక్సులు, ఇతర ఎన్నికల సామాగ్రి అందుబాటులో ఉన్నాయని, షెడ్యూల్ విడుదలైన వెంటనే ఎన్నికల ప్రవర్తనా నియమావళి పకడ్బందీగా అమలు అయ్యేలా నిఘా ఉంచేందుకు ఎస్.ఎస్.టీ, ఎఫ్.ఎస్.టీ బృందాలను నియమిస్తున్నట్లు తెలిపారు. బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామాగ్రి, బ్యాలెట్ పేపర్ల ముద్రణకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని, నామినేషన్ స్వీకరణ కేంద్రాలు, పోలింగ్ కేంద్రాలలో కనీస మౌలిక వసతులు కల్పించేలా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. డిస్ట్రిబ్యూష న్, రిసెప్షన్, కౌంటింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్నామని తెలిపారు. రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులు, జోనల్ అధికారుల నియామకానికి అవసరమైన సిబ్బందిని ఇప్పటికే గుర్తించడం జరిగిందన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు చేయడంతో పాటు సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్?లకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్?కు వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణీ కుముదిని మాట్లాడుతూ, ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా ఎన్నికలను సాఫీగా, స్వేచ్ఛాయుతంగా నిర్వహించేందుకు ముందస్తుగా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్?లో జిల్లా నుండి మున్సిపల్ కమిషనర్లు, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అనంతారం ప్రీమియర్ లీగ్ 2 ప్రారంభించిన యూత్ ఐకాన్ ఇలియాస్ మొహమ్మద్

## సొంతం నిధులతో 150 క్రీడాకారులకు టీ-షర్టుల పంపిణీ





**భువనగిరి, జనవరి 23(ప్రభాత సూర్య):**యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం అనంతారం గ్రామంలో అనంతారం ప్రీమియర్ లీగ్ 2 కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యూత్ ఐకాన్ ఇలియాస్ మహమ్మద్ హాజరై టోర్నమెంట్ను ప్రారంభించారు. ముందుగా వారి సొంత నిధులతో గ్రామంలోని యువ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు 150 టీ-షర్టులను, ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ పల్లెపాటి నాగరాణి రాజలింగం, భువనగిరి రూరల్ సీఐ చంద్రబాబు, ఎస్సై అనిల్ కుమార్ హాజరై క్రీడాకారులకు టీ-షర్టులను అందజేశారు. ఈ సందర్భంగా ఇలియాస్ మొహమ్మద్ మాట్లాడుతూ, "క్రీడలు మానసిక ఉత్తేజాన్ని, శారీరక దృఢత్వాన్ని ఇస్తాయి. యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడం మన బాధ్యత. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఎల్లప్పుడూ నా వంతు సహాయ సహకారాలు అందిస్తాను" అని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ నాగమణి రాజలింగం, సీఐ చంద్రబాబు, ఎస్సై అనిల్ కుమార్ మాట్లాడుతూ ఇలియాస్ చేపడుతున్న సామాజిక సేవలను హృదయపూర్వకంగా అభినందించారు. యువతలో క్రీడా ఆసక్తిని పెంచడం ద్వారా సమాజంలో మానసిక ఉల్లాసం, ఆరోగ్యవంతమైన జీవనశైలి పెరుగుతుందని, ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులోనూ కొనసాగించాలని సూచించారు. సమాజంలో నిరంతరం సేవా కార్యక్రమాలు చేపడుతూ, యువతకు ఆదర్శంగా నిలుస్తున్న ఇలియాస్ మహమ్మద్ ఇటీవల కాలంలో విద్య, ఆరోగ్యం, క్రీడల రంగాల్లో అనేక సహాయ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచారు. ఈ చొరవలు గ్రామీణ యువతలో క్రీడా స్ఫూర్తిని మరింత పెంచుతాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అనంతరం సీఐ టాస్ వేసి ఆటాను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పకీరు కొండల్ రెడ్డి, మాజీ సర్పంచ్ మల్లికార్జున్, యువకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మర్రిగూడలో ఆగని యూరియా మాఫియా..

### బ్లాక్ మార్కెట్ కు యూరియా విక్రయాలపై రైతన్నల ఆగ్రహం

### దగ్గరుండి అగ్రికల్చర్ అధికారే దళారి వ్యవస్థకు బాటలు..!

### అవినీతిపరులకు అగ్రికల్చర్ అధికారి అండదండలు..!!

### జిల్లా కలెక్టర్ దృష్టికి ఆ అధికారి గుట్టు.. విచారణ చెయ్యాలని ఆదేశం..



రైతు రాజేశ్వర్ రెడ్డి

మర్రిగూడ (సూర్య ప్రతినిధి) : మర్రిగూడ మండలం శివన్నగూడ గ్రామంలో ఫెర్టిలైజర్ షాప్?లో యూరియా పంపిణీ తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. కిసాన్ మొబైల్ యాప్?లో స్లాట్ ఓపెన్ చేసిన కేవలం నాలుగు నిమిషాల్లోనే 400 యూరియా బస్తాలు అమ్ముడయ్యాయని, ఇది ఎలా సాధ్యమని రైతులు వ్యవసాయ విస్తరణ అధికారి (ఏవో)ను నిలదీశారు. గ్రామ రైతులకు యూరియా అందకముందే, ఇతర ప్రాంతాల వారికి అధిక ధరలకు విక్రయాలు జరిగాయని రైతులు ఆరోపించారు. అధికారులే దుకాణదారులతో కుమ్మక్కై యూరియా నిల్వలను పక్కదారి పట్టిస్తున్నారని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో ఫెర్టిలైజర్ షాప్ వద్ద రైతులు వాగ్వివాదానికి దిగారు.రైతుల కథనం ప్రకారం, కిసాన్ యాప్?లో స్లాట్ తెరవగానే క్షణాల్లోనే స్టాక్ పూర్తయిందని చూపించడం అనుమానాలకు తావిస్తోందని తెలిపారు. నిజమైన రైతులకు అవకాశం లేకుండా, ముందుగానే దళారులు యాప్ ద్వారా బుకింగ్ చేయించుకుని యూరియాను బ్లాక్ మార్కెట్?కు తరలిస్తున్నారని ఆరోపించారు. ఈ మొత్తం వ్యవహారంలో స్థానిక వ్యవసాయ శాఖ అధికారులు, ముఖ్యంగా ఏవో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రైతులు విమర్శించారు. క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ లేకపోవడం, దుకాణదారులపై చర్యలు తీసుకోకపోవడం వల్లే దళారీ వ్యవస్థ బలపడుతోందని అన్నారు. ఈ సమస్యను రైతులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన స్పందించి సంబంధిత అధికారులకు విచారణ చేపట్టాలని ఆదేశించినట్లు సమాచారం. అయితే, గతంలో కూడా ఇలాంటి ఫిర్యాదులు చేసినప్పటికీ ఫలితం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిజమైన రైతులకు సకాలంలో యూరియా అందించడంలో అధికారులు విఫలమవుతున్నారని, ఈ విధానం కొనసాగితే పంటలపై తీవ్ర ప్రభావం పడుతుందని హెచ్చరించారు. అక్రమ విక్రయాలకు పాల్పడుతున్న దుకాణదారుల లైసెన్సులను రద్దు చేయాలని, యూరియా పంపిణీ విధానాన్ని పూర్తిగా పునఃసమీక్షించాలని డిమాండ్ చేశారు.

## మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం



పటాన్చెరు జనవరి 23 ప్రభాత సూర్య: మనడలం లోని మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో. పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ఇంద్రేశం, ఇస్నాపూర్ ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారం పీఎస?ర్ గార్డెన్లో జరిగింది. ఈ సమావేశంలో పటాన్ చెరువు యువ నాయకులు జలగరి దేవకుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్మిక మరియు ఉపాధి కల్పన శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి హాజరయ్యారు. జలగరి దేవకుమార్ మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని, పార్టీ బలోపేతానికి ఎల్లప్పుడూ కృషి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో సంగారెడ్డి డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి, పటాన్చెరు కాంగ్రెస్ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్, నీలం మధు, పార్లమెంట్ ఇంచార్జులు, మండల, పట్టణ, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## భారతీయ జీవిత బీమా ఏజెంట్ల సమైక్య, విజ్ఞాన సదస్సు విజయవంతం

**ఖమ్మం ( సూర్య ప్రతినిధి):** భారతీయ జీవిత బీమా ఏజెంట్ల సమైక్య విజ్ఞాన సదస్సు ముఖ్యఅతిథిగా బట్టి మార్కండేయ కొత్తగూడెం బ్రాంచ్ నందు అంగరంగ వైభవంగా కమిటీ సభ్యులు , అతిథులతో కస్టమర్లు శ్రేయోభిలాషులు తదితరులతో పాల్గొన్న కార్యక్రమం విజయవంతం చేసిన అందరికీ తేజావత్ నరసింహారావు ధన్యవాదములు తెలిపారు.

## గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో వసంత పంచమి వేడుకలు



**చౌటుప్పల్.జనవరి 23. ప్రభాత సూర్య :** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని గ్రీన్ గ్రోవ్ పాఠశాలల్లో శుక్రవారం వసంత పంచమి సందర్భంగా పాఠశాల చైర్ పర్సన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పాఠశాలలో సరస్వతి దేవికి ప్రత్యేక పూజలను నిర్వహించారు.విద్యలకు దేవత అయిన వాగ్దేవిని పూజిస్తూ,చిన్న పెద్ద తేడా లేకుండా పుస్తకాలు,పెన్నులను అమ్మవారి వద్ద ఉంచి పూజించారు.నృత్య, సాహిత్య,విద్యలకు మూలమైన సరస్వతి దేవిని విద్యార్థులు స్తుతించారు.సరస్వతి దేవి సన్నిధానంలో చిన్నారుల చేత అక్షరాభ్యాసం చేయించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సరస్వతీ దేవిని ప్రసన్నం చేసుకోవడం ద్వారా విద్యార్థులు చదువులో మంచి విజయాలు సాధిస్తారని,సృజనాత్మకత పెరుగుతుందని తెలిపారు. ఈవేడుకల్లో పాఠశాల డైరెక్టర్ ఎస్ లక్ష్మి,పాఠశాల ఉపాధ్యాయులు, చిన్నారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## యువగళం స్ఫూర్తితో అభివృద్ధి బాటలో రాష్ట్రం

### మార్తాడు గ్రమంలో ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు

### యువతకు ప్రేరణగా లోకేశ్ నాయకత్వం..

### 'టీడీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ఆవుల కృష్ణయ్య



**గార్లదిన్నె, జనవరి 23(ప్రభాత సూర్య):** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్యాశాఖా మంత్రి నారా లోకేశ జన్మదిన వేడుకలు మార్తాడు గ్రామంలో లో కార్యకర్తలు, అభిమానులు మధ్య లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా టీడీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ఆవుల కృష్ణయ్య మాట్లాడుతూ.. యువగళం పాదయాత్ర ద్వారా లోకేశ తన సత్తా ఏమిటో చాటారన్నారు. కార్యకర్తల సంక్షేమం కోసం లోకేష్ ఎన్నో సంస్కరణలు చేపట్టారని అలాగే ప్రజాదర్బార్ చేపట్టి ప్రజల నుండి విజ్ఞాపనలు తీసుకోవడమే కాకుండా అవి ఎంత వరకు పరిష్కారమయ్యాయో నిరంతరం తెలుసుకుంటూ పరిపాలన సాగిస్తున్నారని అన్నారు. రేపటి సమాజాన్ని తీర్చిదిద్దేది బడి. అటువంటి బడి నిర్వహణ విద్యాశాఖ చేతిలో ఉంటుంది. ఒక ఉన్నత విద్యావంతుడు విద్యా మంత్రి అయితే ఆ శాఖకు ఎంతటి మేలు జరుగుతుందో మంత్రి లోకేష్ చేసి చూపించారని కొనియాడారు. విద్యతో పాటు ఐటీ, నైపుణ్యాభివృద్ధి రంగాల్లోనూ లోకేశ్ గ్లోబల్ స్థాయి పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. లోకేశ్ రాజకీయాల్లో తండ్రి చంద్రబాబు నాయుడికి తగ్గ తనయుడిగా రాష్ట్ర భవిష్యత్తులో కీలక పాత్ర పోషిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. మెగా డిఎస్సీ ద్వారా ఉపాధ్యాయ నియామకాలు చేపట్టి ఉపాధ్యాయ లోటును గణనీయంగా తగ్గించారని, యువతను కేంద్రంగా చేసుకుని అభివృద్ధి, విద్య, ఉపాధి రంగాల్లో ఆయన తీసుకుంటున్న నిర్ణయాలు రాష్ట్రాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్తున్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.